17 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
17 ఆదివారం, మార్చి 2024 పేజీలు: 08

# కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్

రాయచోటి, కలెక్టరేట్: ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నమయ్య జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తెలియజేశారు. శనివారం ఎన్ని ఎక్కుల కోడ్ పై ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 సాధారణ ఎన్నికలను పకడ్బందీ గా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని, నియోజకవర్గంతో పాటు, జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూం లు ఏర్పాటు చేశామని,ఆన్లైన్, ఆఫ్లైన్ విధానంలో ఫిర్యాదులు తీసుకుంటా మని, జిల్లా స్థాయిలో ఎన్ఫోర్స్మెంట్ టీమ్ లు ఏర్పాటు చేశామని తెలిపారు. ర్యాలీలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలనీ,అసత్య కథనాలను అరికట్టాలని ఈ.సీ.ఐ. గట్టి చర్యలు తీసుకుంటుందనీ, పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తామని, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది ఫెసిలిటేషన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 15 చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, ఎన్నికల పోలింగ్ శాతం 80 శాతం పెరిగేందుకు కృషి చేస్తామని,సున్నిత ప్రాంతాల్లో ఇప్పటికే కేంద్ర బలగాలతో జిల్లా వ్యాప్తంగా కవాతులు నిర్వహిస్తున్నాం అని, 85 యేళ్లు దాటిన వృద్ధులు, 40 శాతం వైకల్యం కల్గిన వారు ఇంటి వద్ద ఓటు వేసే అవకాశం ఎన్నికల కమిషన్ కల్పించిందనీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గంగాధర్ రావు, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదవ సారి రైల్వే కోడూరు బరిలో

# కొరముట్ల



- జగనన్న ఆశీస్సులు కొరముట్లకే
- భారీ మెజార్టీ తధ్యమంటున్న శ్రేణులు
- ఇప్పటికే జోరుగా ప్రచారం
- గతంలో కంటే భారీ మెజార్టీ కోసం తీవ్ర ప్రయత్నాలు
- ఉమ్మడి పొత్తు పప్పులుడకవ్ అంటున్న వైసిపి

ప్రస్తుత పరిస్థితుల్లో ఒకసారి ఎమ్మెల్యేగా గెలవడం అంటేనే తల ప్రాణం తోకకు వస్తుంది. అలాంటిది ఒక ఎస్సీ నియోజకవర్గంలో వరుసగా నాలుగు సార్లు విజయం సాధించి, ఐదవ సారి కూడా అధిష్టానం నుండి ఆశీస్సులు పొంది పోటీ చేయడం అంటే మామూలు విషయం కాదు. మరి అలాంటి అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు రైల్వే కోడూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు.




2 లో



8 లో

# టిడిపిలో జగన్ రాజు మార్క్

- ఎన్నికలలో డిఫరెంట్ వ్యూహాలు
- నాయకులకు, కార్యకర్తలకు నిరంతరం అండగా
- పార్టీపై చిత్తశుద్దే ప్రధాన బలం
- జిల్లావ్యాప్తంగా ప్రశంసలు
- పోల్ మేనేజ్మెంట్ పై ప్రత్యేక దృష్టి

చమర్తి జగన్మోహన్ రాజు అనే వ్యక్తి రాజు విద్యాసంస్థల అధినేతగా అందరికీ సుపరిచితం. అయితే 2019 ఎన్నికల్లో రాజంపేట టీడీపి టికెట్ ఆశించి రంగంలోకి దిగడంతో అప్పటినుండి ఆయన పేరు రాజకీయాల్లో నానుతూ ఉంది. 2019 ఎన్నికల్లో టికెట్ దక్కకపోయినా వీరబల్లి మండలం లో ఎలక్షన్ ను ఛాలెంజ్ గా తీసుకొని మహిళలని ఏజెంట్లుగా పెట్టి ఎలక్షన్ చేసిన ఘనత ఈయనది. ప్రస్తుతం ఆయన నిబద్ధత, పార్టీ కోసం ఆయన కష్టపడుతున్న తీరుని గమనించి టిడిపి అధిష్టానం ఏకంగా అన్నమయ్య జిల్లా అధ్యక్షుని పదవి కట్టబెట్టిందంటే అతని కష్టమేంటో అర్థమవుతుంది.

మొదటిపేజీ తరువాయి

# ఐదవ సారి రైల్వే కోడూరు బరిలో కొరముట్ల



అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: శనివారం నాడు ఇడుపులపాయలు వైఎస్ఆర్సిపి తరుపున రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల లిస్టులో రైల్వే కోడూరు నుండి కొరముట్ల శ్రీనివాసులు ఐదవ సారి పరిధిలోకి దిగుతుండడంతో పలువురు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఒక ఎస్సీ నియోజకవర్గం నుండి ప్రస్తుత పరిస్థితుల్లో ఐదవ సారి పోటీ చేయడం అంటే సామాన్యమైన విషయం కాదు. అందులోనూ వరుసగా నాలుగు సార్లు విజయం సాధించి డబల్ హ్యాట్రిక్ పై దృష్టిపెట్టి ఆయనకు అధిష్టానం సంపూర్ణమైన ఆశీస్సులు అందించి మరోసారి నమ్మకముంచి అవకాశం కల్పించడంతో ఆయన అనుచరులు, వైసీపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. సమస్య ఏదైనా సావధానంగా వింటూ వివాదాలకు జోలికి పోకుండా పార్టీ లైన్ ఎక్కడ అతిక్రమించకుండా, జగన్ మాటే శిరోధార్యంగా భావించే కొరముట్ల పై జగన్ నమ్మకం ఉంచారు. మరి రాబోవు ఎన్నికల్లో రైల్వే కోడూరు వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొరముట్ల శ్రీనివాసులు ఐదోసారి విజయం సాధించి చరిత్ర సృష్టించే అవకాశాలు మెండుగా ఉన్నాయని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

### విధేయత విజయానికి మార్గం,,,

రైల్వే కోడూరు నియోజకవర్గంలో వరుసగా నాలుగు సార్లు విజయం సాధించి 5వ సారి పోటీ చేస్తున్న కొరముట్లకు వైయస్ కుటుంబం పై ఉన్న విధేయతే విజయానికి దారి చూపిస్తుందని పలువురు తెలియజేస్తున్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ తో విభేధించి నూతన పార్టీ పెట్టిన సమయంలోను ఆయన తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి వైయస్ జగన్ వెంట నడిచారు. అప్పటినుండి నేటిదాకా జగనన్న మనసులో కోరముట్లకు ప్రత్యేక స్థానం ఉంది. ఆ విధేయత ఎలాగుంది అంటే మంత్రివర్గ విస్తరణలో తన పేరు చివరి నిమిషంలో తీసివేసినా ఎక్కడా పార్టీని గానీ, అధినేతను కానీ పల్లెత్తు మాట కానీ, అసంతృప్తిని కానీ వెళ్ళగక్కకుండా నేడు కాకపోతే రేపు మంత్రి పదవి వస్తుంది, తనకు పార్టీ జగనన్నే ముఖ్యమంటూ కొరముట్ల చేసిన కామెంట్స్ వైసీపీ అభిమానులతో పాటు అధిష్టానాన్ని కూడా ఆకట్టుకుంది.

అందుకే ఎవరు ఎన్ని చెప్పినా, ఎవరు ఎలా ప్రయత్నించిన జగనన్న మాత్రం కొరముట్ల అభ్యర్థిత్వం కే ఓటు వేశారు.

**మిథున్, కోరముట్ల జోరుని తట్టుకునేరా?**

రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల మరోసారి తమ స్థానాల నుంచి పోటీ చేస్తుండడంతో వారి జోరు ను అడ్డుకునే సత్తా ప్రతిపక్షాలకు ఉందా అనే అనుమానాలు కలుగుతున్నాయి. ఇప్పటికే గ్రామ గ్రామాన పర్యటించి ప్రచారాలు నిర్వహిస్తున్న వైఎస్ఆర్ పార్టీ దూసుకుపోతుంది. ఎమ్మెల్యే కొరముట్ల అన్ని వర్గాలను కలుపుకుపోతూ, పార్టీలో ఉన్న అసంతృప్తులను కూడా స్వయంగా కలుస్తూ కలుపుకుపోయేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి కుటుంబంలోనూ చిన్నచిన్న మనస్పర్ధలు ఉన్నట్టే పార్టీలో ఉంటాయని, ఎవరు ఎన్ని సమస్యలు ఉన్న అందరం పార్టీ గెలుపు కోసం పనిచేస్తామని రైల్వేకోడూరు నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు దీమా వ్యక్తం చేస్తున్నారు. మరి రాబోయే ఎన్నికల్లో ఐదవ సారి రైల్వే కోడూరు పరిధిలో దిగుతున్న కొరముట్ల శ్రీనివాసులు విజయం సాధించి చరిత్ర సృష్టిస్తారని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## జగనన్న పాలనలో ప్రజా ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత

## ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్ రెడ్డి



చెన్నూరు మేజర్‌న్యూస్: జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పాలనలో ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని కమలాపురం శాసనసభ్యులు పి. రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. చెన్నూరులో నాలుగు కోట్ల రూపాయలతో నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్యతో పాటు వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. గ్రామ స్థాయిలో పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలనే సంకల్పంతో విలేజ్ క్లినిక్లు తీసుకు వచ్చారన్నారు. నాడు నేడు ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా అభివృద్ధి చేసిందన్నారు. మండల స్థాయిలో 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయడం సంతోషా దాయకమన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్రప్రసాద్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, కన్వీనర్ జీఎన్ భాస్కర్ రెడ్డి, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, ఆర్ వి ఎస్ ఆర్, అటవీ శాఖ డైరెక్టర్ శ్రీలక్ష్మి, సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామ్మూర్తి, సర్పంచులు చంద్రశేఖర్ యాదవ్, నారాయణరెడ్డి, కళ్యాణ్, ఎర్రసాని మోహన్ రెడ్డి, యువ నాయకులు ప్రదీప్ రెడ్డి, పిసికేశవరెడ్డి, రవి రెడ్డి, నిత్య పూజయ్య, టి.ఎన్ చంద్ర రెడ్డి, వారిష్, హస్రత్, శివారెడ్డి, మహేశ్వర్ రెడ్డి, పిచ్చయ్య, వైద్యాధికారులు సతీష్, పలువురు వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెండు నెలల్లో తిరిగి ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకారం చేస్తా

### ఇడుపులపాయ లో వైఎస్ఆర్ కి ఘన నివాళి

### 175 అసెంబ్లీ,25 ఎంపీ సీట్ల అభ్యర్థుల ప్రకటన



కడప జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: రెండు నెలల్లో తిరిగి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తానని వైయస్ జగన్మోహన్ రెడ్డి తెలియజేశారు. శనివారం ఇడుపులపాయ లో వైయస్సార్ ఘాటు వద్ద ఘనంగా నివాళులర్పించి,175 మంది అసెంబ్లీ అభ్యర్థులు,25 మంది ఎంపీ అభ్యర్థుల పేర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టికెట్ల కేటాయింపులను సామాజిక న్యాయం పాటించామని, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాలకు పెద్దపీట వేసామని, గత ఐదేళ్ల పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందజేశామని, రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీ కనీ విని ఎరుగని రీతిలో విజయ దుందుభి మోగిస్తుంది ఆయన తెలియజేశారు. ఇప్పటికే ప్రతి నియోజకవర్గంలోనూ ప్రచారం నిర్వహిస్తున్నారని, ప్రచారంతో పాటు గత ఐదేళ్లలో మనం చేసిన మంచిని కూడా వారికి తెలియజేయాలని, రానున్న రెండు నెలల్లో ప్రతి ఒక్కరు ఎన్నికల సమరంలో పాల్గొని ప్రతిపక్ష పార్టీల కుట్రలను తిప్పి కొట్టి వైసీపీ కి మన విజయం కట్ట పెట్టాలని ఆయన సూచించారు. 2019 లాగే 2024లో కూడా ధర్మాన ప్రసాదరావు, నందిగం సురేష్ లు అభ్యర్థుల పేర్లు ప్రకటించారు.

# కన్నుల పండుగగా సాగిన విగ్రహ ప్రతిష్ట



రాజుపాళెంమేజర్ న్యూస్: దాతలు సహకారం టీటీడీ శ్రీ వాణి ట్రస్ట్ నిధులు ద్వారా అద్భుతంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయంలో శనివారం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది. అర్కటవేముల గ్రామం ఎస్సీ కాలనీలో ఈ ఆలయాన్ని నిర్మించారు. ప్రత్యేక పూజలు అనంతరం సీతాసమేత శ్రీ కోదండరామ స్వామి, లక్ష్మణ, ఆంజనేయస్వామి విగ్రహాలను ప్రతిష్టించారు. అలాగే నాగుల శిఖర, యంత్ర, ధ్వజస్తంభ ప్రతిష్ట చేశారు. అనంతరం ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని సీతా సమేత శ్రీ కోదండరామ స్వామి కళ్యాణాన్ని వేదమంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా జరిగింది. స్వామివార్లను మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ బచ్చల పుల్లయ్య, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి తదితర ప్రముఖులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గుంటూరు వృషభరాజములు ప్రథమ స్థానం శ్రీ కోదండరామ స్వామి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా అర్కటవేముల గ్రామంలో శనివారం పాల పండ్లు ఆరు పండ్లు వృషభరాజముల రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఈ పోటీలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి . ఈ పోటీల్లో కాకా బుల్స్ కొండపాటూరు గుంటూరు జిల్లా వృషభ రాజములు ప్రథమ స్థానంలో నిలిచి రూ 50 వేలు బహుమతి గెలుచుకున్నాయి రెండవ స్థానంలో కర్నూలు జిల్లా రుద్రవరం చెందిన గోపాల్ గౌడ్ వృషభరాజములురూ 40,000 వేలు, మూడవ స్థానంలో నంద్యాల జిల్లా మల్లెల గ్రామం షేక్ మహిమున్న వృషభరాజములు రూ 30,000 వేలు నాలుగవ స్థానంలో నంద్యాల జిల్లా అప్పులపల్లె వృషభరాజములురూ 25,000 వేలు, ఐదవ స్థానంలో కడప జిల్లా దాసరి పల్లె బోగతి సుదర్శన్ బ్రదర్స్ వృషభరాజములురూ 20,000 వేలు ఆరవ స్థానంలో కడప జిల్లా లింగాపురం పద్మావతి వృషభరాజములురూ 15,000 వేలు, ఏడవ స్థానంలో నంద్యాల జిల్లా ఆలంకొండ ముని రంగడు వృషభరాజములు రూ 10,000 వేలు ఎనిమిది స్థానంలో నంద్యాల జిల్లా వృషభరాజములు రూ 9,000 వేలు, తొమ్మిదవ స్థానంలో నంద్యాల జిల్లా ఏ కోడూరు శృతిక రెడ్డి వృషభ రాజములు రూ 8,000 వేలు పదవ స్థానంలో కర్నూలు జిల్లా మారేలా వడేప రమేష్ వృషభ రాజములురూ 6000 వేలు బహుమతులను గెలుచుకున్నాయి.

# ఘనంగా ముగిసిన సీతారామ విగ్రహ ప్రతిష్ట



ఖాజీపేట మెజర్‌న్యూస్: ఖాజీపేట మండల పరిధిలోని పత్తూరు పంచాయతీ పత్తూరు గ్రామం లో శనివారం నాడు సీతా,రామ, హనుమ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గ్రామస్తులు ఘనంగా నిర్వించారు. గత మూడు రోజులుగా జరిగిన విగ్రహ ప్రతిష్ట మహో త్సవాలు శనివారం నాడు ఘనంగా ముగిశాయి. ఉదయం నుండి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట తో పాటు సీతారాముల కళ్యాణం చేశారు. అనంతరం ధ్వజస్తంభం ఏర్పాటు చేశారు. పత్తూరు గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడాపెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు చర్యలు చేపట్టారు.

# షాజహాన్ బాషా గెలుపుకు తన సంపూర్ణ సహకారం అందిస్తా

## - జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు



మదనపల్లె, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లి నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థిగా ఎంపికైన షాజహాన్ బాషా గెలుపునకు తన సంపూర్ణ సహకారం అందిస్తానని జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు స్పష్టం చేశారు.శనివారం షాజహాన్ బాషా పట్టణంలోని శ్రీరామ రామాంజ నేయులు నివాసానికి వెళ్లి ఆయన మద్ధతు కోరారు.ఇందులో భాగంగా షాజహాన్ బాషాకు శ్రీరామ రామాంజనేయులు,ఆయన తనయుడు శ్రీరామ హరిహరన్ శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ వైకాపా అరాచక పాలన నుండి రాష్ట్ర ప్రజలకు విముక్తి కల్పించేందుకు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు బిజెపితో కలిసి ఉమ్మడిగా పోటీ చేసేందుకు సిద్ధమయ్యా రన్నారు.ఈ నేపథ్యంలో సమీకరణాలలో భాగంగా మదనపల్లి ఉమ్మడి అభ్యర్థిగా షాజహాన్ బాషాను ప్రకటించడం స్వాగతిస్తున్నా మన్నారు.పొత్తు సమీ కరణాలలో భాగంగా ఆశించిన వారందరికీ టికెట్లు లభించక పోయి ఉండొచ్చని, ఉమ్మడి అభ్యర్థుల గెలుపు కోసం పనిచేసే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని ఆయన తెలిపారు.షాజహాన్ బాషా ఎంతో హుందాతనం కలిగిన నాయకుడని, గతంలో ఆయన ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం ఉందన్నారు. త్వరలో జరుగబోవు ఎన్నికల్లో షాజహాన్ బాషాను అఖండ మెజారిటీతో గెలిపించి పవన్ కళ్యాణ్,చంద్రబాబు నాయుడులకి బహు మతిగా అందజేస్తా మని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నాయుని జగదీష్,నాదెండ్ల విద్యాసాగర్, ఎస్.ఏ. మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# వృషభాచల్లేశ్వర స్వామి ఆలయాల హుండీ లెక్కింపు



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక వృషభా చలేశ్వర స్వామి అను సంధానమైన ఆలయాల ఉండి లెక్కింపు నిర్వహించి నట్లు ఇంచార్జ్ ఈవో ఆర్. విశ్వనాథరెడ్డి తెలిపారు. శని వారం పర్యవేక్షణ అధికారి మారుతి ప్రసాద్ యాదవ్ సమక్షం లో వృషభ చలేశ్వర స్వామి ఆలయ అను సంధానమైన వెంకటేశ్వర స్వామి ఆలయం, వీరాంజనేయ స్వామి ఆలయం, వృషభ చలేశ్వర స్వామి ఆలయాల హుండీల లెక్కింపు నిర్వ హించగా..రూ 2.65 లక్షలు ఆదాయం వచ్చింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది 2023 మార్చి నుంచి ఇప్పటివరకు ఈ ఆదాయం లభించిందని అన్నారు. ఆలయాల అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తామని తెలిపారు. పాపాగ్నినది ఒడ్డున ఎద్దుల కొండపై ఉన్న వృషభ చల్లేశ్వర స్వామి ఆలయం ఇప్పటికే ఆధునికరణ చేశామని, కొండపైకి రోడ్డు చుట్టూ ప్రహరీ గోడ తదితర వాటిని త్వరలో నిర్మాణాలు చేపట్టనునట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కురాకుల వెంకటేష్, పాలక మండలి సభ్యులు అరవింద్, బాలాజీ, శ్రీనివాసులు, సిద్ధారెడ్డి జూనియర్ అసిస్టెంట్ రంగప్రసాద్, లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా అమ్ముతున్న మద్యం స్వాధీనం ,వ్యక్తి అరెస్ట్

ముద్దనూరు మేజర్ న్యూస్: అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిని అరెస్ట్ చేసి మద్యం స్వాధీన పరచకొన్నమని సీఐ దస్తగిరి తెలిపారు, వివరాల్లోకి వెళితే రాబడిన సమాచారం మేరకు మండలం లోని దేనేపల్లి గ్రామం లోని చావిడి దగ్గర కు పోవు సరికి నల్లబోయిన రామసుబ్బయ్య తండ్రి బాలన్న, అను అతను అక్రమంగా మద్యం అమ్ముతూ వుండగా అతని పట్టుకొని అతని వద్ద 30 మద్యం బాటిల్లను (వాటి విలువ సుమారు Rs 3,900/-) స్వాధీనం చేసుకొని అతనిని అరెస్టు చేసామని తెలిపారు.

## చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో

# అన్నదాన కార్యక్రమం



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక రాష్ట్ర బీసీ నాయకులు, ప్రొద్దుటూరు కృష్ణాలయ కమిటీ చైర్మన్, షూటింగ్ బాల్ కడప జిల్లా అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని పాత బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చల్లా రాజగోపాల్ యాదవ్ చేపడుతున్న అన్నదానానికి వారం వారం ఆదరణ పెరుగుతున్న సందర్భంగా శనివారం సందర్భంగా ప్రతి శనివారం 850 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, ఈసారి మరో 200 మందికి ఎక్కువగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 1000 మందికి ఎంతో రుచికరమైన సేమియా పాయసం, గీరైస్, దాల్చా, పెరుగన్నం, ఊరగాయ, మంచి రుచికరమైన నాణ్యమైన భోజనాన్ని ప్రజలకు చల్లా రాజగోపాల్ యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు పరోపకారం చేయడమే ఆనందమని తెలిపారు. ఈ సహాయం మరింత మందికి చేరాలనే సదుద్దేశంతో అన్నదానం ఎంచుకున్నాని వివరించారు. . ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘం పట్టణ కోశాధికారి రామకృష్ణ రాజు, సీతంపల్లి రమణ, బంగి శివప్రసాద్, మూరబోయిన శ్రీనివాస్ యాదవ్, సోములవారిపల్లి చక్రవర్తి, గంగాధర్ యాదవ్, రామయ్య గౌడ్, నేలటూరు దస్తగిరి, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అరటి తోట దగ్ధం

## - 7 లక్షల మేర ఆస్తి నష్టం



వేంపల్లె మేజర్‌న్యూస్: మండలం లోని బక్కన్నగారి పల్లి గ్రామంలో బుక్కే శీను నాయక్ అనే రైతు 3 ఎకరాల అరటి తోట మంటలు చెలరేగి దగ్ధమైంది. శనివారం ఉదయం ఈ ఘటన చోటు చేసు కుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. బుక్కే శీను నాయక్ 3 ఎకరాలు అరటి తోటను సాగు చేశారు. అయితే తన పొలం పక్కన గుర్తు తెలియని వ్యక్తులు చెట్ల పొదలకు నిప్పు పెట్టారు. దీంతో నిప్పు రాసు కుంటూ అరటి తోటకు ప్రాకింది. స్థానికులు గమనించి రైతుకు సమాచారం ఇవ్వగా.. వెంటనే ఫైర్ స్టేషన్ కు ఫోన్ చేశారు. ఫైర్ ఇంజన్ వచ్చేలోపు తనకున్న మూడు ఎకరాల అరటి తోట, డ్రిప్పు పైపులు, ప్లాస్టిక్ పైపులు అన్ని కాలి బూడిదయ్యాయి. దీంతో రూ. 7 లక్షల మేర నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. అరటి తోట గెలలు వేసి 20 రోజుల్లో కోతకు వచ్చే సమయంలో ఇలా జరిగిందని వాపోయారు. ప్రభుత్వం ఆదుకొని తనకు నష్టపరిహారం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

# అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే రాచమల్లు లక్ష్యం

## మునిసిపల్ భీమునిపల్లి . లక్ష్మిదేవి నాగరాజు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: అభివృద్ధి చేయడమే ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి యొక్క ముఖ్య లక్ష్యం అని మున్సిపల్ ఛైర్పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ ఛైర్పర్సన్ భీముని పల్లి లక్ష్మిదేవి 37వ వార్డులో ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ ప్రచారంలో ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్బంగా చైర్మెన్ లక్ష్మిదేవి స్వగృహంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఛైర్పర్సన్ లక్ష్మిదేవి మాట్లాడుతూ ప్రొద్దుటూరు అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో నిధులు మంజూరుచేయడం జరిగిం దన్నారు. ప్రొద్దుటూరు లభివృద్ధి పథంలో పయనిస్తుందని, అందుకు ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి కృషి ఎంతో ఉందని కొనిఆడారు. ప్రజలను శాశ్వతంగా త్రాగునీటి సమస్యను 130కోట్లతో పరిష్కరించా రన్నారు. 52కోట్లతో కూరగాయల మార్కెట్ రూపుదిద్దుకుంటుందన్నారు. 5కోట్లతో పార్కు అభివృద్ధి, 4.50కోట్లతో బస్టాండు ఆధునీకరణ, 53కోట్లతో రామేశ్వరం ఆర్టీపీపీ బ్రిడ్జి నిర్మాణం, 24కోట్లతో ఆర్ట్స్ కాలేజీ నూతన భవణాల నిర్మాణం, 7 కోట్లతో క్లాక్ టవర్ ఏర్పాటు. నాడు- నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి చేయడమే కాకుండా మైదుకూరు రోడ్డు స్మార్ట్ సిటీ క్రింద అభివృద్ధి పరచడం జరిగిందన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాల్లో అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కు, ఎమ్మెల్యే రాచమల్లు కే దక్కుతుందన్నారు. ఈ సమావేశంలో వైస్ ఛైర్మెన్ లు సీఎస్ ఆయిల్ మిల్ ఖాజా ,పాత కోట బంగారురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐదవ సారి ఎమ్మెల్యే అభ్యర్థి గా కొరముట్ల శ్రీనివాసులు



రైల్వే కోడూరు మేజర్‌న్యూస్: రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఐదోసారి ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ఎమ్మెల్యే టికెట్ సాధించి హ్యాట్రిక్ ను బద్దలు కొట్టి విజయానికి పరుగులు తీస్తున్నారని ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శనివారం ఇడుపుల పాయలో ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షం లో ఆయన పేరును ప్రకటించడం పట్ల అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వైసీపీ కార్యాలయ ఆవరణంలో మరియు టోల్గేట్ నందు ఆయన అభిమానులు భారీ ఎత్తున టపాసులు పేల్చి ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఆయన ఐదోసారిను కూడా విజయాన్ని సాధించాలని ఉద్దేశంతో కృతనిత్యంతో భారీ ప్రచారాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన అనుచరులు తెలిపారు..

# ఇంటింటి ప్రచారంలో ప్రభుత్వ సలహాదారుడు నాగార్జున రెడ్డి

పోరుమామిళ్ల మేజర్ న్యూస్: పోరుమామిళ్ల మండలం గానుగపెంట పంచాయతీ ఎనమల నాగయ్య పల్లి గ్రామంలో శనివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఇంటింటి ప్రచారాన్ని ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటిని తిరుగుతూ ఏ ఏ లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాలు ఎంత మొత్తంలో అందుతున్నాయో క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి వెంగల్ రెడ్డి ,సర్పంచ్ చిన్న వీరభద్రుడు, ఎంపీటీసీ కృష్ణారెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు వెంకటయ్య కృష్ణయ్య డాక్టర్ మాబు,. బాబు,. పనింద్ర రెడ్డి వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



## పార్టీ విజయానికి శాయశక్తుల కృషి చేస్తాం

### వైయస్ మనోహర్ రెడ్డితో ఆర్యవైశ్య సంఘ సభ్యుల భేటీ



పులివెందుల మేజర్‌న్యూస్ : రానున్న సార్వత్రిక ఎన్నికలలో వైకాపా పార్టీ విజయానికి ఆర్యవైశ్యులు సంపూర్ణ మద్దతు ప్రకటించి మరోసారి జగన్మోహన్ రెడ్డిని మరియు ఎంపీ అవినాష్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు పేర్కొన్నారు. శనివారం మున్సిపల్ ఇన్‌చార్జి వైయస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్, ఏపీ సివిల్ సప్లై గంగాధర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్పల ఆధ్వర్యంలో భేటీ నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మరియు నియోజకవర్గంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆర్యవైశ్యులకు అత్యంత ప్రాధాన్యతను కల్పిస్తూ వారి అభ్యున్నతికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ పులివెందులలో ఎన్నో అభివృద్ధి పనులను ఆర్యవైశ్యుల అభివృద్ధికి ఎన్నో ప్రణాళికల రూపొందించి వాటి అమలు చేయడం జరిగిందని రానున్న కాలంలో పార్టీ అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొత్త రవి వారి బృందానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు కాంబోజి మల్లికార్జున కాంభోజి గంగాధర, పట్టాభి, రామయ్య పుల్లగూర సుధాకర్ ,చంద్రమౌళి, దినేష్ రమణ, అయ్యప్ప శీను, అనుబంధ సంఘ సభ్యులు కౌన్సిలర్ కోడి రమణ జేసిఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్ష మాయ మాటలు విని మోసపోకండి

### ప్రతి మహిళ లక్షాధికారి కావడమే వైసీపీ లక్ష్యం
### సంక్షేమ పథకాలు అమలు జగనన్నకే సాధ్యం
### చేయూతతో పేదల జీవితాల్లో వెలుగు
### ఉమ్మడి కడప జిల్లా జడ్పీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : ప్రతిపక్ష మాయమాటలు విని మోసపోవద్దని, ప్రతి మహిళ లక్షాధికారి కావడమే వైయస్సార్ పార్టీ లక్ష్యమని ఉమ్మడి కడప జిల్లా జడ్పీ చైర్మన్, రాజంపేట వైసిపి అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మాధవరం-1 గ్రామపంచాయతీ సమీపంలో ఉన్న కనకదుర్గ కళ్యాణమండపంలో వైయస్సార్ చేయూత మెగా చెక్కులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి కడప జిల్లా జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి హాజరై మెగా చెక్కుల పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట,సిద్ధవటం మండలాలు చెందిన చేయూత లబ్ధిదారుల మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ,సిద్ధవటం ఒంటిమిట్ట మండలాలు చెందిన మహిళలకు చేయూత ద్వారా సిద్ధవటం మండలానికి చెందిన 1808 సభ్యులకు 3,39 లక్షల రూపాయలు,ఒంటిమిట్ట మండలానికి చెందిన1537 సభ్యులకు 2,88,19 లక్షల రూపాయలు నేరుగా వారి అకౌంట్లో జమ చేయడం జరుగుతుందన్నారు. నవరత్నాతో ప్రతి కుటుంబానికి న్యాయం జరిగిందని సంక్షేమ పథకాలు వైయస్సార్ పార్టీకే సాధ్యమని తెలియజేశారు. అనంతరం వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏ కుల రాజేశ్వరి రెడ్డిని మహిళలు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇరగంరెడ్డి,జడ్పీటిసి సభ్యుడు శ్రీకాంత్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు నారపు రెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఎంపీటీసీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, శివయ్య మండల కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ నూర్, వైయస్సార్ పార్టీ అధ్యక్షులు గజ్జల శ్రీనివాస్ రెడ్డి, సింగం నీలకంఠారెడ్డి, సర్పంచ్ జానకిరామయ్య కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కమిటీ సభ్యులు గోపాల స్వామి, సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి నరసింహారెడ్డి మండల వైసీపీ యూత్ కన్వీనర్ వావిళ్ళ శ్రీనివాస్ రెడ్డి, అల్లం చైతన్యమండల అభివృద్ధి అధికారి ఉమామహేశ్వరరావు, ఏపిఎం, వెంకటేశ్వర్లుతదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విజయానికి అన్ని విధాల కృషి చేస్తా : అంకిపల్లె చెంగయ్య



రాజంపేట మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే కాంగ్రెస్ అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానని అంకిపల్లె చెంగయ్య ఈ సందర్భంగా మీడియా వారికి తెలియజేయడం అయినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు నేను విశ్రాంతి పోలీసుగా అధికారిగా 37 సంవత్సరములు అనుభవం గల వాడను ప్రజలకు సేవచేసుకునేందుకు ముందుకు వచ్చి అధిష్టానం నాకు టిక్కెట్టు ఇస్తే నియోజకవర్గం లో ప్రతి ఒక్కరిని కలుపుకొని పార్టీకి అన్ని విధాల కృషి చేస్తానని ఈరోజు కొన్ని మండలాలలో గ్రామాలలో విస్తృతముగా తిరిగి వారి యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అన్ని విధాల బాగుంటుందని మనందరం కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపిస్తారని అధికారంలోకి వచ్చిన వెనువెంటనే పలు సమస్యల మీద పోరాడి ముందుగా మహిళలకు 500 రూపాయలకే వంటగ్యాసు ఇస్తామని కాంగ్రెస్ బలోపేతానికి మీ అందరి సహకారం కావాలని ఇంటింటా ప్రచారాన్ని చేయడం జరిగింది అని తెలిపారు.

## అరాచక పాలనకు స్వస్తి

### టిడిపి ఇన్‌చార్జి చదిపిరాల భూపేష్ సుబ్బరామిరెడ్డి



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ :రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలన ఎన్నికల నోటిఫికేషన్ తో ముగిసిందని జమ్మలమడుగు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి చదిపిరాల భూపేష్ సుబ్బరామిరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయం నందు ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయడం వలన దేశవ్యాప్తంగా ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చిందన్నారు. ఇప్పటినుంచైనా అధికారులు అధికార పార్టీకి అనుగుణంగా కాకుండా పార్టీలకు అతీతంగా పనిచేయాలని కోరారు. ఈ సంధి కాలంలో అధికారుల పనితీరు ప్రజలకు, పార్టీలకు అద్దం పట్టేలాగా ఉండాలని కోరారు. ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో నేటితో వైసిపి పాలనకు చరమగీతం పాడుతున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ దుందుభి మోగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాక్షస పాలన ముగిసి ప్రజా ఆమోదయోగ్యమైన పాలన జూన్ నుండి ప్రారంభమవుతుందన్నారు. ప్రజలకు మంచి జరిగే అవకాశాన్ని మే 13న ఓటర్లు ఎంచుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన కోఆర్డినేటర్లు నల్లంశెట్టి నాగార్జున, దేరంగుల జగదీష్, తెలుగు దేశం,జనసేన శ్రేణులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ ద్వారా బ్యాంకు కేసులు పరిష్కారం..

రైల్వే కోడూరు మేజర్ న్యూస్ : రైల్వే కోడూరు సివిల్ కోర్టు ద్వారా లోక్ అదాలత్ స్టేట్ బ్యాంక్ క్రిటికల్ కేసులను శనివారం సివిల్ కోర్టు జడ్జి అంజన ప్రియదర్శిని నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేట్ బ్యాంకు ద్వారా అప్పు తీసుకున్న లబ్ధిదారులు మధ్య మార్గంగా రాజీని చేసి వీలైనంత తొందరగా మొండి కేసులను పరిష్కరించే దిశగా లోక అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి అంజనీ ప్రియదర్శని మాట్లాడుతూ పాత బకాయిల కేసులను పూర్తిస్థాయిలో రాజీ మార్గాల ద్వారా ముఖ్యంగా లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకొని ఊరట పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ మేనేజర్ సంపత్, అర్బన్ సీఐ బాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరామరాజు, మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు..

## టిడిపి తోనే మైనార్టీల అభివృద్ధి

### వైసీపీని వీడి టీడీపీలో చేరిన మైనార్టీలు
### సాదరంగా ఆహ్వానించిన మండిపల్లి



రాయచోటి, మేజర్‌న్యూస్: టిడిపి తోనే మైనార్టీల అభివృద్ధి జరుగుతుందని రాయచోటి అసెంబ్లీ టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలియజేశారు. శనివారం రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డు మహమ్మద్ పుర వీధి లో శ్రీనివాసులు రెడ్డి (కోడి శీన) ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశ సభకు ముఖ్య అతిథిగా హాజరైన టీడీపీ, జనసేన,ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తపల్లికి చెందిన 300 కుటుంబాలు వైసీపీ వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్సీపీ పాలనలో కేవలం భూ దందాలు,ఇసుక మాఫియా తప్ప అభివృద్ధి లేదు మనకు రామరాజ్యం రావాలి అంటే, మహిళలకు రక్షణ కావాలంటే,యువతకు ఉద్యోగాలు రావాలంటే, రైతులకు రక్షణ కావాలాంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలి...చంద్రబాబు గారు ముఖ్యమంత్రి కావాలి అన్నారు.గత 20 సంవత్సరాల నుండి పార్టీలకు అతీతంగా ఇక్కడ ప్రజలకు సేవ చేస్తూనే వస్తున్నాను. మన గ్రామాలను అభివృద్ధి చేయాలని,మన బిడ్డలకు ఉన్నత అవకాశాలు కల్పించాలని రాజకీయాల్లోకి వచ్చాను చెప్పుకొచ్చారు. ఇప్పుడు సమరానికి సమయం ఆసన్నమైందని, అధికారం లో ఉన్నది ఒక తీవ్రవాదని, ఎన్నికల రోజు వరకు మీ శక్తి మించి పని చేయాలనీ మహిళలు సైకిలు గుర్తుపై ఓటు వేసి రాయచోట అసెంబ్లీ స్థానాన్ని రాజంపేట పార్లమెంటు స్థానాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు సల్లావుద్దీన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లయన్ అన్వర్ భాష, ప్రముఖ పారిశ్రామిక వేత్త మడితాటి శ్రీనివాసులు రెడ్డి, జాఫర్ ఆలీ, మాజీ కౌన్సిలర్లు అతావుల్లా, మైనుద్దీన్, మరియు ఖాదర్ బాషా, షేక్ సయ్యద్, షేక్ భాను, ఇంతియాజ్ ,గని, అహ్మద్, రషీద్, షంషీర్, షకీర్, షరీఫ్, యూనిస్ ఖాన్, సయ్యద్ తదితరులు భారీగా పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ఎజెండా

### సీనియర్ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ వెల్లడి



మదనపల్లె,, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ పార్టీ గెలుపు,అభివృద్ధికి మలుపు అని మదనపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని 11,12వ వార్డుల నందు ఆ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏపీకి ప్రత్యేక హెూదా,ఇందిరమ్మ అభయం పథకం ద్వారా అర్హులైన మహిళలందరికీ నెలకు రూ.5 వేలు,రైతు రుణమాఫీ తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. అటు దేశంలో రాహుల్ గాంధీ,ఇటు రాష్ట్రంలో వై.ఎస్ షర్మిల నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం దిశగా అడుగులు వేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు మీనా కుమారి,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఇ.రవీంద్ర,మదనపల్లి రూరల్ మండల అధ్యక్షులు వై.సురేంద్ర రెడ్డి,నిమ్మనపల్లి మండల అధ్యక్షులు పి.ముబారక్ ఖాన్,జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు ఎస్.ఎం.రఫీ,పట్టణ ఉపాధ్యక్షులు పి.పాలేటి, పట్టణ మహిళా అధ్యక్షురాలు ఈశ్వరమ్మ,పట్టణ జనరల్ సెక్రటరీ మహమ్మద్ అలీ,మదనపల్లి మైనారిటీ అధ్యక్షులు సమీర్,పట్టణ మైనారిటీ అధ్యక్షులు మహబూబ్ పీర్,రూరల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి,నిమ్మనపల్లి బిసి సెల్ అధ్యక్షులు నాగరాజు,అమీర్జాన్,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సయ్యద్,దిలీప్,అర్షద్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం



గాలివీడు (మేజర్‌న్యూస్):మండలంలోని గోరాన్ చెరువు గ్రామ పంచాయితీ పలు పల్లెల్లో ఏర్పడిన నీటి సమస్యను త్వరతిగతిన పరిష్కరిస్తామని నియోజక వర్గ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, ఎంపి మిథున్ రెడ్డీ లు హామీ ఇచ్చారని సర్పంచ్ దీప్తి అన్నారు. శనివారం నియోజక వర్గ కేంద్రంలో ఎమ్మెల్యే ఎంపి లను కలిసి గ్రామంలో వున్న త్రాగునీరు సమస్య రావడంతో యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో గ్రామ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని సర్పంచ్ దీప్తి,స్థానిక వైకాపా నాయకులు తెలిపారు. ఈసందర్భంగా సర్పంచ్ దీప్తి మాట్లాడుతూ కొన్ని చోట్ల గ్రామంలో భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో పలు చోట్ల స్కీమ్ బోర్లలో నీళ్లు తగ్గాయని ,వున్న నీటిని వృదా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని ఆమె అన్నారు.

## బద్వేల్ నియోజక వర్గ ప్రచార జోరులో
# దూసుకుపోతున్న వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి. డాక్టర్ సుధా



కలసపాడు మేజర్‌న్యూస్ : బద్వేల్ నియోజకవర్గం లోని అన్ని మండలాల్లో వైఎస్ఆర్సిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న, ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ సుధా ఎన్నికల ప్రచారంలో విస్తృతంగా పాల్గొంటూ బద్వేల్ నియోజకవర్గం లోని ఏడు మండలాల్లో ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు గ్రామ మండల నియోజకవర్గ స్థాయి నాయకులందరూ ప్రణాళిక ప్రకారం ప్రతి మండలాన్ని పంచాయతీని గ్రామాన్ని టార్గెట్ చేస్తూ ఏ ఒక్క ఓటర్ని వదల కుండా గ్రామ, మండల పరిధిలోని ప్రతినిధులు అభి మానులు యువకులు పంచాయతీ కన్వీనర్లు ప్రచారం లో దూకుడు పెంచి ముందుకు సాగుతూ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సుధా ను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని లక్ష్యం తో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారని మండలాల్లోని ప్రజా ప్రతినిధులు పేర్కొంటున్నారు. గతంలో మొట్ట మొదటిగా 2019లో బద్వేల్ నియోజకవర్గ శాసనస భ్యులుగా డాక్టర్ వెంకటసుబ్బయ్య వైసీపీలో గెలిచిన విషయం అందరికీ తెలిసిందే. ఆయన మరణానంతరం జరిగిన అసెంబ్లీ ఉప ఎన్నికలలో పోటీ చేసి బిజెపి అభ్యర్థిపై విజయం సాధించిన. తదుపరి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారు ప్రజల్లో మమేకమై ప్రతి ఒక్కరిని పలకరిస్తూ అందరి అభిమానాన్ని అందుకున్నారు. జరగనున్న ఎన్నికలలో బద్వేల్ నియోజకవర్గంలో ఫ్యాన్ గాలికి పార్టీలు ఏవి నిలిచేటట్లు లేవంటూ పలువురు మేధావులు తెలియజేస్తున్నారు. సందర్భంగా విజయం నల్లేరు మీద నడకే అంటూ విశ్వాసాన్ని తెలియజేస్తున్న డాక్టర్ సుధా వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో విజయం సాధించగలరని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# బద్వేలు అసెంబ్లీ సీటు టిడిపికే?
## రెండు రోలుల్లో ఉత్కంఠకు తెర



బద్వేలు మేజర్ న్యూస్: తెలుగుదేశం,జనసేన బిజెపి పొత్తుల నడుమ నియోజక వర్గంలో ఎవరికి వెళ్తుందో తెలియక బద్వేలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అయోమయంలో ఉన్నారు బద్వేల్ నియోజకవర్గం పొత్తుల్లో భాగంగా బిజెపికి కేటాయించారని ఊహగానాలు ప్రసారమాధ్యమాలలో రావడం తెలుగుదేశం పార్టీ క్యాడర్ అయోమయానికి గురి కావడం జరిగింది. ఈ నేపద్యంలో తెలుగుదేశం పార్టీ నాయకురాలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ చొరవతో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు బద్వేలు అసెంబ్లీ సీటు టిడిపికే కేటాయిస్తారని నాయకులు,కార్యకర్తలు మాట్లాడుకోవడం కార్యకర్తల్లో ఊపిరి పీల్చుకుంటున్నారు మాజీ ఎమ్మెల్యే యువ నాయకుడు రితిష్ రెడ్డి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు హామీతో మాజీ ఉద్యోగి బొజ్జ రోషన్న టిడిపి అభ్యర్థిగా అరంగ్రేటం చేశారు. గెలుపు కోసం విజయమ్మ యువ నాయకుడు రితీష్ రెడ్డి పట్టుదల మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించి పూర్వవైభవాని నిలుపుకోవాలని పట్టుదలతో ఉన్నారు. అందులో భాగంగా యువ నాయకుడు రీతీష్ రెడ్డిని రంగములోకి దించారు ఆయన గత మూడు బద్వేల్ లోని ఏడు మండలాల్లో పాదయాత్ర నిర్వహించి తెలుగుదేశం పార్టీ క్యాడర్లో నూతన ఉత్సాహాన్ని నింపారు. అనూహ్యంగా పొత్తుల్లో భాగంగా బిజెపికి కేటాయించారని తెలియడంతో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల్లో తీవ్ర నిరాశకు గురయ్యారు. గతంలో జరిగిన ఉప ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో ఎక్కడైనా ఏ పార్టీ ఎమ్మెల్యే అయినా ఎంపీ అయినా చనిపోతే అక్కడ పోటికి దిగకుండా ఉండటం పార్టీ పాలసీలో భాగం గత ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిగా పోటీ చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ పోటీలో లేకపోవడంవల్ల ఎసిపి వ్యతిరేక ఓట్లని బిజెపి అభ్యర్థికి 20వేల ఓట్ల పైచిలుకు భాగంగా ఇవ్వడం జరిగింది. దీనితో భ్రమపడ్డ బిజెపి ఇది తమ బలంగా భావించి బద్వేలు సీటు కోరుకోవడం జరిగింది. భాగంగా ఈ సీటు సరైన అవగాహన లేని రాష్ట్ర పార్టీ నాయకత్వం బిజెపికి కేటాయించేందుకు సమూహంగా ఉన్నట్లు తెలిసింది. అప్రమత్తమైన ఎమ్మెల్యే విజయమ్మ యువ నాయకుడు రితీష్ రెడ్డి తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి బద్వేల్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జ రోషన్నతో కలసి బుధవారం రాత్రి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును కలిసి వాస్తవ పరిస్థితులు తెలియజేయడం జరిగింది. పార్టీ టికెట్ కేటాయిస్తే భారీ మెజార్టీతో గెలిపిస్తామని చంద్రబాబు నాయుడును కోరినట్లు తెలిసింది. పరిస్థితిని అర్థం చేసుకొని బద్వేలు సీటు తెలుగుదేశం పార్టీకే కేటాయిస్తానని హామీ ఇచ్చినట్లు కార్యకర్తలు తెలియజేస్తున్నారు.

## గంగవరం ఆదినారాయణ రెడ్డిని తెదేపాలోకి ఆహ్వానించిన పుట్టా



ఖాజీపేట మేజర్‌న్యూస్: ఖాజీపేట మండలం రావులపల్లె పంచాయతీ రావులపల్లె గ్రామానికి చెందిన గంగవరం ఆదినారాయణ రెడ్డిని మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ శనివారం కలిసి తెలుగుదేశం పార్టీలోకి చేరవలసిందిగా ఆహ్వానించారు. పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ కీర్తిశేషులు గంగవరం రామిరెడ్డి మనవడైన గంగవరం ఆదినారాయణ రెడ్డికి రావులపల్లె పంచాయతీలో బలమైన అనుచర వర్గం ఉందని అలాగే ఖాజీపేట మండలంలోనే కాక మైదుకూరు నియోజకవర్గంలో కూడా బంధువర్గం అధికంగా ఉండడంతో ఆదినారాయణ రెడ్డి చేరికతో తెలుగుదేశం పార్టీ ఖాజిపేట మండలంలో మరింత బలోపేతం అవుతుందని భావించి ఆదినారాయణ రెడ్డిని తెలుగుదేశం పార్టీలోకి రావలసిందిగా ఆహ్వానించినట్లు పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా గంగవరం ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో త్వరలోనే చేరుతానని నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తన సహకారం అందిస్తానని పేర్కొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో జగన్ దేశానికే ఆదర్శం
### లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ



చెన్నూరు మేజర్‌న్యూస్: చేసిన వాగ్దానాలను అమలు చేయడంలో సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. మండలంలోని జగనన్న కాలనీలకు చెందిన దాదాపు 881 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ పట్టాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేని విధంగా పేదలకు 31 లక్షల ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. కులమత బేధాభిప్రాయాలు లేకుండా రాజకీయాలకు అతీతంగా అర్హత ప్రామాణికంగా ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో ఇళ్ల పట్టాలు ఇచ్చారే గాని వాటిని రిజిస్ట్రేషన్ చేసిన దాఖలాలు లేవన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఇళ్ల పట్టాలు ఇవ్వడమే కాకుండా సర్వహక్కులు కల్పించేట్టుగా రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వడం జరిగిందన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన వాగ్దానాల అన్నిటిని అమలు చేసి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. మరల అధికారంలోకి వచ్చిన వెంటనే మరిన్ని సంక్షేమ పదకాలు అమలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్రప్రసాద్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్,కన్వీనర్ జీఎన్ భాస్కర్ రెడ్డి,ముదిరెడ్డి సుబ్బారెడ్డి,ఆర్ వి ఎస్ ఆర్, అటవీ శాఖ డైరెక్టర్ శ్రీలక్ష్మి,సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామ్మూర్తి, ఉపాధ్యక్షులు అర్ ఎస్ అర్ చిన్నా,భాగ్యమ్మ, సర్పంచులు చంద్రశేఖర్ యాదవ్,నారాయణరెడ్డి, కళ్యాణ్,రఘురామిరెడ్డి,ఎర్రసాని మోహన్ రెడ్డి,నిరంజన్ రెడ్డి,యువ నాయకులు ప్రదీప్ రెడ్డి,పిసి.కేశవరెడ్డి,రవి రెడ్డి,నిత్య పూజయ్య,టి.ఎన్ చంద్ర రెడ్డి,వారిష్,మహేశ్వర్ రెడ్డి,పిచ్చయ్య,

## వెలిదండ్ల రైతు భరోసా కేంద్రంలో పంట నమోదు పత్రాలు పంపిణీ



లింగాల మేజర్ న్యూస్: లింగాల మండలంలోని వెలిదండ్ల రైతు భరోసా కేంద్రంలో ఉదయం 10.00 గంటలకు రబి 2023-24 సీజన్లో ఈక్రాప్ చేయించుకున్న ప్రతి రైతుకు పంట నమోదు చేసిన ధ్రువీకరణ పత్రాలను పంచాయతీ సెక్రెటరీ రవికుమార్, అగ్రికల్చర్ అసిస్టెంట్ హుస్సేన్ రైతులకు అందజేయడం జరిగింది. ఈ ధ్రువీకరణ పత్రాలు పొందిన రైతులకు పంట బీమా ,నష్టపరిహారం, రైతు భరోసా, పిఎం కిసాన్ ,సున్నా వడ్డీ, పంట రుణాలు పొందుటకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
17 ఆదివారం, మార్చి 2024

# ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారికి 20 వేలు విలువ చేసే వాటర్ కూలర్ వితరణ

## 21 వ వార్డు కౌన్సిలర్ కోడి రమణ



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి చేతుల మీదుగా స్థానిక రాణి తోపు నందు గల ఫారెస్ట్ డిపార్ట్మెంట్ వారికి కౌన్సిలర్ కోడి రమణ కూల్ వాటర్ కూలర్ వితరణ గా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రాణి తోపు వచ్చే యాత్రికులకు వేసవి దాహార్తి తీర్చుటకు వాటర్ కూలర్ వితరణగా ఇవ్వడం హర్షించదగ్గ విషయమని మనోహర్ రెడ్డి తెలిపారు, కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, నూర్ భాషా సంఘం చైర్మన్ ఓతూర్ రసూల్, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప , రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి, జే.సి.ఎస్ ఇన్‌చార్జిలు పార్నపల్లి కిషోర్ చంద్రమౌళి, కులయప్ప తదితరులు పాల్గొన్నారు.

# బలిజ సేన రాష్ట్ర కార్యదర్శిగా పివి రమణ



ములకలచెరువు, మేజర్‌న్యూస్ : తంబళ్లపల్లె నియోజకవర్గం పెద్దతిప్పసముద్రం మండలం కాయలవాండ్లపల్లి కి చెందిన పివి రమణ బలిజ సేన రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బలిజ సేన వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ బలిజ సంక్షేమానికి తనవంతు కృషి చేస్తానని,కాపు బలిజ తెలగ ఒంటరి మున్నూరు కాపు తూర్పు కాపు సంక్షేమం కోరి నాకున్న రాష్ట్ర పరిచయాల పై దృష్టి సారించి అన్ని కుల మతాలను కలుపుకొని బలిజల సంక్షేమానికి కృషి చేస్తానని అలాగే గోపి రాయల్ రాష్ట్ర నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# నేడు ప్రొద్దుటూరులో నూర్ భాషా దూదేకుల ఆత్మీయ సమావేశం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ : స్థానిక పట్టణంలో స్థానిక కొర్రపాడు రోడ్డు లోని పాలిటెక్నిక్ కళాశాల ఎదురుగా ఉన్న రాచమల్లు వారి మైదానంలో ఆదివారం నూర్ భాషా దూదేకుల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నట్లు ప్రొద్దుటూరు నూర్ భాషా దూదేకుల సంఘం అధ్యక్షులు నాగూరు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పగిడాల దస్తగిరిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో నూర్ భాషా దూదేకుల సమస్యలు వాటి పరిష్కారాల దిశగా సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ సమావేశానికి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. దూదేకుల నూర్ భాషా కులస్తుల సమస్యలను వారి దృష్టికి తెచ్చేందుకు దూదేకుల సంఘీయులమంతా ఏకమై సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం వారితో కలిసి మనమంతా విందులో పాల్గొనాలని తెలిపారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని నూర్ భాషా దూదేకుల కుల సంఘీయులంతా పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కోటవీధి రమేష్ కల్లూరు మహమ్మద్ రఫీ జూటూరు దస్తగిరి గూడూరు కమల్ భాష వాటర్ ప్లాంట్ సుభాన్ అన్నపూర్ చిన్న దస్తగిరి నడింపల్లి భాష పగడాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమాభివృద్ధి సారధిని ఆశీర్వదించండి

## ఎంపిటిసి రాజ్ కుమార్



వేంపల్లె, మేజర్‌న్యూస్: సంక్షేమాభివృద్ధి సారధి, పేదల ఆశాజ్యోతి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించి..అత్యధిక మెజార్టీ అందించాలని ఎంపిటిసి పద్మారెడ్డి రాజ్ కుమార్ తెలిపారు. శనివారం పట్టణంలోని గురుగు వీధిలో మేము సిద్ధం-మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి గడపకు వెళ్లి సిఎం జగన్ పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని, ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందరి జీవితాల్లో వెలుగు నింపాయన్నారు. కోడి కూయక ముందే పెన్షన్ అందిస్తున్నారని, అలాంటి ముఖ్యమంత్రిని మళ్లీ ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని కోరారు. అలాగే విద్యకు, వైద్యానికి, యువత ఉపాధికి అధిక ప్రాధాన్యతతో సుపరి పాలన అందిస్తున్నట్లు చెప్పారు. సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా నేరుగా లబ్ధిదారులకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే అన్నకు తగ్గ తమ్ముడిగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కృషి వల్ల జిల్లా అభివృద్ధితో పాటు వేంపల్లె మండలాభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డిని ఆదరించి అత్యధిక మెజార్టీతో విజయాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ బాబా ఫకృద్దీన్, గృహసారథులు తల్లం కిరణ్ కుమార్, రామ్మోహన్ రెడ్డి, చలపతి, ఆంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్లలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్సీ డి సి గోవింద్ రెడ్డి లబ్ధిదారులకు తన చేతుల మీదుగా అందజేశారు. పోరుమామిళ్ల మండలంలోని పదిమంది లబ్ధిదారులకు రూ. 4,33000 ల చెక్కుల ద్వారా ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, రంగసముద్రం పంచాయతీ సర్పంచ్ చిత్తా రవిప్రకాష్ రెడ్డి, మండల జేఏసీ కన్వీనర్ రమణారెడ్డి, వైయస్ ఆర్ సి పి జిల్లా కార్యదర్శి చాపాటి నారాయణరెడ్డి, ఎంపీటీసీ మహబూబ్ పీర, గిరిప్రణీత్ రెడ్డి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ ఆర్ మినీ సెక్రటేరియట్‌లోకి పాడా కార్యాలయం




పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలో నూతనంగా నిర్మించిన వైయస్ ఆర్ మినీ సెక్రటరీయేట్ సముదాయంలో శనివారం పాడా ఓఎస్డీ శ్రీ అనిల్ కుమార్ రెడ్డి పూజలు నిర్వహించారు. అనంతరం తన చాంబర్లో శ్రీ అనిల్ కుమార్ రెడ్డి సిబ్బందితో కాసేపు ముచ్చటించారు. పాడా కార్యాలయాన్ని ఇవాల్టి నుంచి మినీ సెక్రటేరియట్ లోకి మార్చబడింది. దీంతో పాడా కార్యాలయ సేవలు ఇక్కడి నుంచే నిర్వహించనున్నారు. ప్రజలందరికీ ఓ ఎస్ డి కొత్తగా నిర్మించిన మినీ సెక్రటేరియట్ లో అందుబాటులో ఉంటారు. ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించగలరు.

# పొట్టి శ్రీరాములు 124వ జయంతి



బద్వేలు మేజర్ న్యూస్: శనివారం బద్వేల్ పట్టణంలో ఆర్టీసీ బస్టాండు దగ్గర ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద 124వ జయంతి ఉత్సవ కార్యక్రమం బద్వేలు పట్టణ అవోపా మరియు వర్తక వ్యాపారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రజాసంఘాల నాయకులు హాజరై పొట్టి శ్రీరాములు గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అవోపా అధ్యక్షులు సి.వి నాగేశ్వరరావు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు రాష్ట్రం కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణ త్యాగం కావించారు ఆయనకు తెలుగుజాతి రుణపడి ఉంటుంది అన్నారు. వర్తక వ్యాపారుల సంక్షేమ సంఘ జాయింట్ సెక్రటరీ కొప్పురపు ప్రసాద్ మాట్లాడుతూ ఆనాడు మద్రాసు రాష్ట్రంలో తెలుగువారు పడుతున్న తీవ్ర ఇబ్బందులు కష్టాలను గమనించిన గాంధీజీ అడుగు జాడల్లో నడుస్తున్న శ్రీరాములు ప్రత్యేక తెలుగు రాష్ట్రం కొరకు 58రోజులు చెన్నైలో ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణ త్యాగం చేయడం వల్లనే ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడటమే కాకుండా దేశంలో అనేక రాష్ట్రాలు భాష ప్రాతిపదికన ప్రత్యేక రాష్ట్రాలుగా ఏర్పడ్డాయి అన్నారు. వర్తక కులంలో అమరజీవి పొట్టి శ్రీరాములు పుట్టడం వర్తకులందరికీ గర్వకారణం అన్నారు. ఈకార్యక్రమంలో అవోపా,వర్తక వ్యాపార సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు కుందేటి సుబ్బారావు,యల్లనూరు వెంకటరమణ, టీచర్ సుబ్రహ్మన్యం మరియు అవోప మహిళా అధ్యక్షురాలు సముద్రాల మాధవి లత,సభ్యులు సుప్రజ,పూలే ఆశయ సాధన సమితి చైర్మన్ బద్వేల్ గురుమూర్తి, జాతీయ బీ.సీ.సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి టి.రామసుబ్బయ్య యాదవ్,బద్వేలు పట్టణ ఆవాజ్ కమిటీ అధ్యక్షులు సత్తార్ తదితరులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు. అనంతరం అందరికీ మజ్జిగ వితరణ చేయడమైనది.

# పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



సిద్ధవటం, మేజర్‌న్యూస్ : సిద్ధవటం మండలం భాకరాపేట సమీపాన ఉన్న పోలీస్ బెటాలియంలో శనివారం పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బెటాలియన్ కమాండెడ్ రవిశంకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించి అమర జీవి అయిన మహా పురుషుడు మరియు మహాత్మ గాంధీ బోధించిన సత్యము అహింస, అనే ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసిన మహానీయుడు అని అన్నారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెడ్ నాగేశ్వరప్ప, బెటాలియన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ గాయత్రి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్షా సామాగ్రి పంపిణీ



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మైదుకూరు మండలం లోని ఒనిపెంట మహాత్మా గాంధీ జ్యోతి బాపూలే బాలికల గురుకుల పాఠశాల లో 10వ తరగతి చదువుతున్న 70మంది విద్యార్థినులకు పరీక్షా సామాగ్రి (ఒక్కొక్కరికి ఒక అట్ట, జామెంటరి బాక్స్,5పెన్నులు, స్కెల్, పెన్సిల్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో శ్రీ గాయత్రి సేవా ట్రస్ట్ చైర్మన్ డా. నిగినే వెంకటేశ్వర్లు, ట్రస్ట్ సభ్యులుగా. మధు వెంకటేష్, నారాయణ, సురేష్ బాబు పాఠశాల ప్రిన్సిపాల్ శోభా రాణి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## బాలింతలకి - కిశోర బాలికలకు రక్త పరీక్షలు



పులివెందులఅర్బన్. మేజర్‌న్యూస్:పులివెందుల నియోజకవర్గం తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పోషణ పక్వాడ 15 రోజుల కార్యక్రమం సందర్భంగా గర్భవతులకి, బాలింతలకి మరియు కిశోర బాలికలకు రక్త పరీక్షలు మరియు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో రమణమ్మ పోషకాహారం, ఆరోగ్య ఆహార పద్ధతులు మరియు మహిళ ఆరోగ్యం గురించి అవగాహన కల్పించడం జరిగినది. మరియు గర్భస్థ పూర్వ మరియు పిండ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం పిసిపిఎన్‌డిటి ఆక్ట్ గురించి తెలుపుతూ ఆడపిల్లల శాతము మగ పిల్లలతోపాటు సమానంగా ఉండాలని గర్భవతులు మొదటి కాన్పు ఆడపిల్ల కలిగి రెండవ గర్భం కలిగి ఉన్నవాళ్లు స్కాన్ సెంటర్ కి పోయినప్పుడు ఆడ మరియు మగ గురించి స్కాన్ సెంటర్లో యజమాని అడగరాదని అలా అడిగిన యెడల చెప్పినవారికి చెప్పించుకున్న వారికి చట్ట ప్రకారము శిక్ష పడునని తెలిపారు అంతేకాక ఎంటిపి యాక్ట్ గురించి తెలుపుతూ ప్రతి హాస్పిటల్ వాళ్ళు ఎం టీ పీ సర్టిఫికెట్ కోసము రిజిస్టర్ చేసుకోవాలని అలా రిజిస్టర్ చేసుకొని హాస్పిటల్ యాజమాన్యానికి అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఎంటీపీ రిజిస్టర్స్ ఖచ్చితముగా మెయింటైన్ చేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ముఖ్యముగా పురుషులు పి సి అండ్ పి ఎన్ డి టి చట్టం గురించి తెలుసుకుని ఈ చట్టానికి వ్యతిరేకంగా ఎటువంటి స్కాన్ సెంటర్స్ నందు లింగ నిర్ధారణ చేయించు కొనుటకు ప్రోత్సహించరాదని కోరారు. డాక్టర్. రేష్మ మాట్లాడుతూ ప్రతి గర్భవతి గర్భవతి అయినది మొదలు అన్ని రకాల వైద్య పరీక్షలు ఆరోగ్య కేంద్రం నందు గాని లేదా గవర్నమెంట్ హాస్పిటల్స్ నందు గాని వేయించుకొని రక్తహీనత ఉన్నవాళ్లు ఐరన్ సుక్రోస్ ఇంజక్షన్లు లేదా అవసరమైతే రక్తం ఎక్కించుకోవాలని కోరారు అంతేకాక ఈరోజు గర్భవతులకి బాలింతలకి కిశోర బాలిక బాలికలకు రక్త పరీక్షలు చేశారు.

## నాటు సారా స్థావరాలపై పోలీసులు దాడి



పెద్దమండ్యం, మేజర్ న్యూస్ : మదనపల్లి డీఎస్పి ప్రసాద్ రెడ్డి, ములకలచెరువు సర్కిల్ ఇన్స్పెక్టర్ తమ్మిశెట్టి మధు ఆదేశాల మేరకు మండలంలోని రామనాయక్ తండాకు దక్షిణముగా చెరువు వద్ద నాటు సారా తయారు చేస్తున్నారని సమాచారం రాగా పెద్దమండ్యం ఎస్ ఐ చెన్నకేశవ, ఏ ఎస్ ఐ మధుసూదన ఆచారి మరియు పోలీస్ సిబ్బంది, కేంద్ర సాయుధ దళాలతో శనివారం బండకింద తండా నాకా బంధీ నిర్వహించి, నాటు సారా తయారు చేస్తున్న వూటను కనుగొని 350 లీటర్ల నాటు సారా భట్టిని ధ్వంసం చేసారు. ఈ దాడుల్లో పెద్దమండ్యం పోలీస్ కానిస్టేబుల్ లు కృష్ణమూర్తి, మధుకర్, హెూంగార్డ్ నాగరాజ్ లు పాల్గొన్నారు.

## దేవి రెడ్డి శివశంకర్ రెడ్డితో పులివెందుల వైకాపా నాయకులు



పులివెందుల రూరల్, మేజర్ న్యూస్ : వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవి రెడ్డి శివశంకర్ రెడ్డిని హైదరాబాదులోని ఆయన స్వగృహంలో పులివెందుల వైకాపా నాయకులు పద్మనాభ రెడ్డి, రవి, వీరారెడ్డి, మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వివరాలకు వెళితే ఒక హత్య కేసు కు సంబంధించి ఇటీవల బెయిల్ పై దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి విడుదల విషయాన్ని తెలుసుకున్న టువంటి పులివెందుల వైకాపా నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించి పలు విషయాలు వారితో ముచ్చటించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకుంటూ దేవి రెడ్డి శివ శంకర్ రెడ్డి కూడా మరింత ఆత్మీయతతో అందరినీ హక్కును చేర్చుకొని వివిధ విషయాలపై వారితో ముచ్చటించారు దేవుడు ఆశీస్సులతో అందరి అభిమానాలతో అభియోగాల పై నుండి చివరి తగత్తిన విముక్తి పొంది నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు ఈ కార్యక్రమంలో పులివెందుల వైకాపా నాయకులు,రవి, తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ వాక్సినేషన్ డే



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్: ప్రతి సంవత్సరం మార్చి పదహారు న నేషనల్ వాక్సినేషన్ డే గా జరుపుకొంటున్న సందర్బంగా శనివారం కామనూరు పి హెచ్ సీ పరిధిలో ని గ్రామాల్లో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో వైద్యాధికారులు డా హనీఫ్ బాబా డా శ్రీనివాస్ లు నాగయ పల్లె దొరసాని పల్లెలలోని సెంటర్లలో మాట్లాడుతూ ఆరోగ్యాన్ని కాపాడు కోవాలి అంటే వాక్సిన్ వేసుకోవడం చాలా ముఖ్యం అని పిల్లలకు టీకాలు రక్షణ కల్పిస్తుంది అని టీకాల వలన మశూచి పోలియో, ధనుర్వాతం వ్యాధులను అరికట్టగలిగాము అని ప్రజలు అందరూ టీకాలపై అవగాహనా కల్గి ఉండాలి అని పేర్కొన్నారు. ఈ సందర్బంగా టీకాలు వేస్తున్న వేయుస్తున్న మహిళా ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తల సేవలపట్ల అభినందనలు తెలియజేస్తూ యశోద సుప్రజ మహిళా ఆరోగ్య కార్యకర్తలను శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ కృష్ణమ్మ సూపర్ వైజర్ బి ఏ వర ప్రసాద్ చంద్రకళ సీహెచ్ఓ దివ్యలక్ష్మి హెల్త్ అసిస్టెంట్ లక్ష్మి నారాయణ ఆశాలు బిందు నాగలక్ష్మి సుజాత పుష్ప లక్ష్మి దేవి అంగన్వాడీ టీచర్స్ నాగలక్ష్మి కుమారి పాల్గొన్నారు.

## టిడిపి కార్యాలయం ప్రారంభం



పెనగలూరు, మేజర్‌న్యూస్: పెనగలూరు మండలం కట్టావారిపల్లి గ్రామ పంచాయతీ అప్పారాజుపేట గ్రామంలో ధనుంజయ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా టిడిపి కార్యాలయం ప్రారంభం అయ్యింది. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు నియోజకవర్గం ఇంచార్జ్ ముక్కారూపానంద రెడ్డి తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి చేతులమీదగా టిడిపి కార్యాలయం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముక్క రూపానంద రెడ్డి సతీమణి వరలక్ష్మి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగు సార్లు రైల్వే కోడూరు టిడిపి విజయానికి దూరమైందని,ఈసారి టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు ఎంతో నమ్మకం ఉంచి రైల్వే కోడూర్ ఇన్చార్జిగా ముక్కా రూపానందరెడ్డిని నియమించడం జరిగిందని ,అందుకు రుణంగా మనందరం కలిసికట్టుగా పని చేసి ఎమ్మెల్యే ని గెలిపించుకొని ఆయనకు గిఫ్టుగా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగినది.

## శ్రీ వెంకటలక్ష్మి ట్రస్ట్ ఆధ్వర్యంలో శివ కృష్ణారెడ్డి గర్భిణీ స్త్రీకి రక్తదానం



వల్లూరు మేజర్‌న్యూస్ : మన సహాయం మరొకరి జన్మకు సహాయ పడటం మనకు ఆనందాన్ని కలిగిస్తుందని శ్రీ వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డి అన్నారు, జిల్లాలోని భాకరాపేటకు చెందిన గర్భవతి అయిన మహిళకు రక్తం తక్కువగా ఉందని ట్రస్ట్ చైర్మన్ కూన ఈశ్వర్ రెడ్డిని రక్తం కావాలి అని అడిగిన వెంటనే స్పందించి ట్రస్టు ఆధ్వర్యంలో సభ్యులైన పత్తి శివకృష్ణారెడ్డి రక్తదానం చేశారు, సరిపోక మరొక ప్యాకెట్ కావాలని డాక్టర్ల సూచన మేరకు ట్రస్ట్ ఆధ్వర్యంలో మరొకటి కూడా ఏర్పాటు చేశారు, అలాగే రిమ్స్ హస్పిటల్ నందు రక్త కణాలు తక్కువైన పేషెంట్ కు రక్త కణాలు అందించడం కూడా జరిగింది, అనంతరం ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ ఆకలి అయిన వారికి అన్నం పెట్టి కడుపు నింపడం, రక్తం లేని వారికి రక్తం అందించి ప్రాణాలు కాపాడడం దేవుడు మాకు ఇచ్చిన అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు, ట్రస్ట్ ఆధ్వర్యంలో అవసరమైన వారికి సేవలందిస్తున్నామని పేర్కొన్నారు..

## గ్రూప్ 1 మెయిన్స్ లో జరిగిన అవకతవకల పై విచారణ జరిపించాలి

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని**



బద్వేలు, మేజర్‌న్యూస్: 2018 గ్రూప్స్1 పోస్టుల మెయిన్స్ లో జరిగిన అవకతవకల పై సమగ్ర విచారణ జరిపి బాధ్యులను కఠినంగా శిక్షించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని తెలిపారు. శనివారం ఉదయం స్థానిక సుందరయ్య భవనం నందు బద్వేల్ రూరల్ కార్యదర్శి బాల గురవయ్య నాయకులు సురేష్ లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముడి యం చిన్ని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాది అన్నారు ఏపీపీఎస్సీ పరీక్షల నిర్వహణ పూర్తి నిర్లక్ష్యమే 2018 గ్రూప్స్ మెయిన్స్ రద్దు చేయాలని మళ్ళీ నిర్వహించాలని హైకోర్టు తీర్పు నిదర్శనం అన్నారు. దాదాపు 49 వేల ఓఎంఆర్ షీట్లలో ముల్యనంలలో అవకతవకలు ఏర్పడ్డాయని అభ్యర్థులు కోర్టును ఆశ్రయించడంతో మెయిన్స్ పరీక్ష నే రద్దు చేసిందని అన్నారు ఇంత పెద్ద కుంభకోణంలో పెద్దల హస్తం లేనిదే ఇలా జరిగి వుండదని వారన్నారు కష్టపడి కుటుంబాలకు దూరంగా ఏళ్ల తరబడి కోచింగ్ సెంటర్లో మగ్గి పరీక్షలు రాస్తే ఇలాంటి సంఘటనలు చర్యలు నిరుద్యోగుల భవిష్యత్ పై పడి బలవన్మరణాలకు దారి తీస్తుందని అన్నారు ఏపీపీఎస్సీ పరీక్షల నిర్వహణలో పూర్తి వైఫల్యం స్పష్టం అవుతుందని అన్నారు కోర్టు తీర్పు ప్రకారం అరు నెలలో ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు ప్రభుత్వం జోక్యం చేసుకొని బాధ్యులను కఠినంగా శిక్షించాలని డివైఎఫ్ఐ యువజన సంఘంగా డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

## టైక్వాండో మాస్టర్ జిలాని భాష ఆధ్వర్యంలో సెయింట్ ఆల్ఫోన్స్ లిగోరిలో బెల్ట్ టెస్ట్



మైదుకూరు, మేజర్‌న్యూస్ : టైక్వాండో మాస్టర్ జిలాని భాష ఆధ్వర్యంలో బెల్ట్ టెస్ట్, మైదుకూరులోని బద్వేల్ రోడ్ లో ఉన్నటువంటిస సెయింట్ ఆల్ఫోన్స్ లిగోరి స్కూల్ చైర్మన్ ఎస్ ఎం ఎం భాష ఆధ్వర్యంలో బెల్ట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. విద్యార్థులు10 మంది తైక్వాండో కరాటే లో పాల్గొని ప్రతిభ కనబరచడం జరిగింది. చైల్డ్ గ్రేడ్ ఎల్లో నుండి రెడ్ వన్ వరకు బెల్ట్ సాధించడం జరిగింది.తైక్వాండో కరాటే బెల్ట్ సాధించిన విద్యార్థులను సెయింట్ ఆల్ఫోన్స్ లిగోరి స్కూల్ చైర్మన్ ఎస్ ఎం ఎం భాష మరియుటైక్వాండో మాస్టర్ జిలాని భాష,సీనియర్ తైక్వాండో బ్లాక్ బెల్ట్ బాలశివ కళాశాల వైస్ ప్రిన్సిపల్ భూమిరెడ్డి కళ్యాణ్,సీనియర్ తైక్వాండో కోచ్ సాగర ఝాన్సీ,పిరయ్య, చంద్రబాలాజీ విద్యార్థిని విద్యార్థులను ఎంతగానో అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు టైక్వాండ మాస్టర్ జిలాన్ భాష మాట్లాడుతూ ప్రతి వ్యక్తిలో ధైర్యాన్ని నింపడానికి కరాటే ఎంతో అవసరం అని తనకు తానుగా కరాటి ఒక ఆయుధంల పనిచేస్తుందనిక్రీడాకారులను అభినందించి విద్యలోనే కాదు ఎలాంటిక్రీడల్లో కూడా విద్యార్థులు పాల్గొని వారి సామర్థ్యాన్ని చాటిచెప్పాలని కోరుతూ తెలపడం జరిగింది. అలాగే మాస్టర్ జిలాని భాష ఆధ్వర్యంలో మైదుకూరు 15 సంవత్సరాల నుండి రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో దేశ స్థాయిలో నిర్వహిస్తున్న కొరియా వారి సహకారంతో కరాటే పోటీల్లో మైదుకూరు తైక్వాండో ఎంతో అభివృద్ధి పరచడం జరిగిందని మరింత మంది క్రీడాకారులను ప్రోత్సహిస్తూ ముందుకు వెళు తున్నామని ఇప్పటికీ 49 బ్లాక్ బెల్టులు రెండు స్టేట్ మెడలు రావడం జరిగిందని సెయింట్ ఆల్ఫోన్స్ లిగోరి ఆధ్వర్యంలో తైకొండు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సెయింట్ ఆల్ఫోన్స్ లిగోరి స్కూల్ చైర్మన్ ఎస్ ఎమ్ ఎమ్ భాష విద్యార్థుల అభినందిస్తూ వారికి బెల్ట్ టెస్ట్ ప్రశంసాపత్రాన్ని అందివ్వడం జరిగింది.

# టిడిపిలో జగన్ రాజు మార్క్

మొదటి పేజీ తరువాయి

అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్: పదిమందికి విద్యాదానం చేసేవారు విజ్ఞులై ఉంటారని, అలాంటి విజ్ఞులు ప్రజాసేవ కోసం వస్తే వారు ఎలాంటి పదవులు అడగకుండానే అంది వస్తాయని అన్నమయ్య జిల్లా టీడీపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు నువ్వు చూస్తే అర్థమవుతుంది. విద్యాసంస్థల అధినేతగా ఉన్న ఆయన 2019లో టికెట్ ఆశించి దక్కకపోయినా పార్టీ కోసం వీరబల్లి మండలంలో తన శక్తినింతటినీ కూడగట్టి పనిచేశారు. వైసీపీ పార్టీకి బలంగా ఉన్న వీరబల్లి మండలంలో ఆయన గత ఎన్నికల్లో బాగా కష్టపడ్డారు. అనంతరం రాజంపేట నియోజకవర్గంలో దృష్టి సారించిన ఆయన టిడిపి నాయకులకు కార్యకర్తలకు బాగానే దగ్గరయ్యారు. అది ఎంతలా అంటే ఏ కార్యక్రమం జరిగినా, నియోజకవర్గంలో టిడిపికి సంబంధించి ఎలాంటి సంబరాలు జరిగిన, ఏ నాయకుడు వచ్చినా తన సొంత డబ్బులను ఖర్చుపెట్టి కార్యక్రమాలు చేసే అంతగా ప్రజల్లోకి చొచ్చుకు పోయారు. ఇలా ఆయన పార్టీ కోసం, నాయకులు కార్యకర్తల కోసం నిరంతరం కష్టపడుతున్న సమయంలో ఆయన కష్టాన్ని గుర్తించి చంద్రబాబు అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షునిగా పదవి కట్టబెట్టారు. మరి ఆ పదవిలోనూ ఆయన అనుకున్న దాని కంటే ఎక్కువగానే పనిచేస్తూ ఫలితాలు రాబడుతున్నారని జోరుగా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## పోల్ మేనేజ్మెంట్ పై ప్రత్యేక దృష్టి,,

జగన్మోహన్ రాజు రాజకీయాల్లో వచ్చినప్పటినుండి 2019 ఎన్నికల్లో వీరబల్లిలో మహిళా ఏజెంట్లను ఏర్పాటు చేసి వినూత్నంగా ఎన్నికల నిర్వహించారు. అలాగే ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోను పెద్ద ఎత్తున పట్టభద్రుల ఓట్లను నమోదు చేయడంతో పాటు, ఓటు నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరు బూతుకు వచ్చి టిడిపికి ఓటు వేసేలా గట్టి చర్యలు తీసుకున్నారని పలు సందర్భాలలో నిరూపితమైంది. ఇప్పటికే రాజంపేట నియోజకవర్గంలోని అనేకభూతులలో సొంత వర్గాన్ని తయారు చేసుకుని రాబోయే ఎన్నికల్లో వైసీపీకి దీటుగా పోల్ మేనేజ్మెంట్ చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారని వినికిడి. ఇప్పటికే ఆయన పనిచేసిన ఎన్నికలలో మంచి ఫలితాలే రాబట్టారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయాల్లోకి వచ్చిన తక్కువ కాలంలోనే రాజకీయంతోపాటు, నాయకులు, కార్యకర్తలు ప్రజల మనసులను గెలుచుకున్నట్లు ఇటీవల పలు కార్యక్రమాలలో ఆయనకు వస్తున్న స్పందన చూస్తే ఇట్టే అర్థమవుతుంది.

## విద్యాసంస్థలు ఆయనకు ప్లస్

రాజు విద్యాసంస్థల్లో చదువుకున్న అనేకమంది చమర్తి జగన్ రాజుకు



అనుకూలంగా పనిచేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. రాజు విద్యాసంస్థల వలన తమ భవిష్యత్తు ముందుకు కదిలిందని, మరి అలాంటి విద్యాసంస్థల అధినేత జగన్ రాజు కూడా తమ రాజకీయంగా అండగా ఉండేందుకు సిద్ధమయ్యామని పలువురు పూర్వపు విద్యార్థులు తెలియజేస్తున్నారు. రాజు విద్యాసంస్థల్లో అనేకమంది ఉచితంగానే విద్యనభ్యసిస్తున్నారని, విద్యను వ్యాపారంగా కాకుండా సేవగా భావించి పనిచేసే ఇలాంటి వ్యక్తులు రాజకీయంగా ఎదిగితే మరింత మందికి సేవలు అందించగలరని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.

## క్షత్రియ వర్గం పూర్తి మద్దతు,,,

అనేక సంవత్సరాలుగా రాజంపేట నియోజకవర్గంలో క్షత్రియ వర్గం ప్రాతినిధ్యం లేకుండా పోవడంతో ఆ వర్గం నుండి ఇప్పుడు చమర్తి జగన్ రాజు ముందుకు రావడం, అన్నమయ్య జిల్లా టీడీపి అధ్యక్షుడు కావడంతో క్షత్రియ వర్గం అంత ఆయన మూకుమ్మడిగా మద్దతు ప్రకటిస్తున్నారు. అనేక కులాల వారికి ఇప్పటివరకు రాజంపేట టికెట్ కేటాయించారని, ప్రస్తుతం రాజంపేట టికెట్ ను క్షత్రియ వర్గానికి కేటాయించాలని డిమాండ్ చేస్తున్నారు. మొత్తానికి ఆర్థికంగా, అంగ బలంగా,పోల్ మేనేజ్మెంట్ పరంగా జగన్ రాజు టీడీపీ పార్టీ ని అన్నమయ్య జిల్లా లో తన మార్క్ చూపించేందుకు సిద్ధం అయ్యారని సమాచారం.మరి చూడాలి జగన్ రాజు మార్క్ తో టీడీపీ ఏ విధంగా లాభ పడుతుందో

## పొట్టి శ్రీరాములుకు నివాళులర్పించిన ఎస్పీ గంగాధర్ రావు



రాయచోటి, మేజర్‌న్యూస్ : పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నందు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ బి. క్రిష్ణా రావు అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు విశేష కృషి చేసిన మహాపురుషుడు పొట్టి శ్రీరాములు అని అన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొన్న మహోన్నతుడు అని, ఆమరణ నిరాహారదీక్ష చేసి ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలు అర్పించిన ధీరోదాత్తుడు పొట్టి శ్రీరాములు అన్నారు. అటువంటి మహనీయుడిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి తన ప్రాణాలను సైతం అర్పించిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ గారితో పాటు జిల్లా అదనపు ఎస్పీ డాక్టర్ శ్రీ.వి.బి రాజ్ కమల్ , డిపిఒ ఏఓ కృష్ణుడు , సిఐ శ్రీ భాస్కర్ , సిఐ చంద్రశేఖర్ , సీఐ ఉమామహేశ్వరరావు , ఎంటిఓ యం. పెద్దయ్య ఆర్.ఐ శ్రీ వెంకట చలపతి ఆర్ఎస్ఐలు, పోలీసు అధికారులు మరియు డిపిఒ సిబ్బంది ఘన నివాళులర్పించారు.

## బద్వేల్ వైసిపి అభ్యర్థి దాసరి సుధా ప్రొఫైల్

బద్వేలు, మేజర్‌న్యూస్ : దాసరి సుధా 2014 ఎన్నికల్లో తన భర్త వివం గత ఎమ్మెల్యే డాక్టర్. జి. వెంకటసుబ్బయ్యతో పాటు ఆమె వైసీపీలో క్రియాశీలకంగా పనిచేసింది. 2021 మార్చి 28న భర్త మరణించడంతో బద్వేల్ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో సుధాను వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినారు.2021జరిగిన ఉపఎన్నికల్లో 90,533 భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. తిరిగి రెండవసారి ఎమ్మెల్యేగా పోటీలో ఉన్నారు.

## మదనపల్లెను ఐటి హబ్‌గా తీర్చిదిద్ది యువతకు ఉపాధి కల్పిస్తాం

### - ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మదనపల్లెని జిల్లాగా ప్రకటిస్తాం

### - మదనపల్లి నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా

మదనపల్లె, మేజర్‌న్యూస్ : టిడిపి అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే మదనపల్లి జిల్లాను ఏర్పాటు చేస్తుందని మదనపల్లి నియోజకవర్గం అభ్యర్థి షాజహాన్ బాషా ప్రకటించారు.శనివారం అభ్యర్థి షాజహాన్ బాషా నివాసం వద్ద పెద్ద ఎత్తున టిడిపిలో చేరికలు జరిగాయి.వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ మదనపల్లెను ఐటి హబ్‌గా తీర్చిదిద్ది, ఐటి కారిడార్ ఏర్పాటు చేసి వేలాది మందికి ఉద్యోగాలు కల్పిస్తామని వెల్లడించారు. మదనపల్లిలో కబ్జాలకు గురైన భూములను వెనక్కి తీసుకొంటామన్నారు. జగన్ రెడ్డి పాలనలో ప్రజలు ఇప్పటికే విసిగిపోయారని,పెద్దిరెడ్డి కుటుంబం వల్లనే మదనపల్లె జిల్లా చేజారిందని విమర్శించారు.త్వరలో ప్రతిష్టాత్మకంగా జరగనున్న ఎన్నికల్లో వైసిపి తయాలాలకు లొంగితే సర్వం కోల్పోతామని హెచ్చరించారు.నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించి చంద్రబాబుకు బహుమతిగా ఇవ్వాలని కోరారు. వైసీపీ పాలనలో భూకబ్జాలు, అరాచకాలు పెచ్చు మీరి పోయాయని విమర్శించారు.గడిచిన 15 ఏళ్లుగా నియోజకవర్గం లో టిడిపి అధికారానికి దూరంగా ఉన్నదని,ఈ ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమని దిమా వ్యక్తం చేశారు.అంతేకాకుండా తోపుడు బండ్లు, కష్టజీవులకు పన్ను లేకుండా చేస్తామని చెప్పారు. అనంతరం జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు మాట్లాడుతూ టిడిపి - జనసేన పార్టీలు ఉమ్మడిగా షాజహాన్ బాషా గెలుపులో క్రియాశీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.ముఖ్యంగా యువత ఎన్నికల్లో



ప్రధాన భూమిక పోషించి విజయావకాశాలను మెరుగుపర్చాలని సూచించారు.పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రం క్లిష్టపరిస్థితుల్లో ఉన్నదని,ఇప్పటికే 30 ఏళ్ల అభివృద్ధిలో వెనక్కి వెళ్లిన దృష్ట్యా తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా సేవలందించాలని కోరారు.అధికార వైకాపా చేస్తున్న విమర్శలను ఎక్కడికక్కడ తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీరామ రామాంజనేయులు,శ్రీరామ హరిహరన్,నాయిని జగదీష్, నీలకంఠ, ఎస్.ఏ.మస్తాన్, పఠాన్ ఖాదర్ ఖాన్,పులి మహాలక్ష్మి, రాధమ్మ, షంషీర్, నాగూర్ వలి, ఇంతియాజ్, బ్యాంకు రమణ,జంగాల వెంకట రమణ,జీవి నాయుడు,నాదెళ్ల విద్యాసాగర్,సంగం హరి,బాలమాలి శేఖర్,రఘుపతి నాయుడు,పూలకుంట్ల హరిబాబు, కమలామ్రి కృష్ణ,నాయుడు, హోటల్ శంకర, బండి అమరంతోపాటు పెద్దఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పుట్టా

ఖాజీపేట మేజర్‌న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్, మైదుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ శనివారం ఖాజీపేట మండలం పత్తూరు గ్రామపంచాయతీ పత్తూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయంలో సీతారామాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పుట్టా సుధాకర్ యాదవ్ నూతనంగా ప్రతిష్ఠించిన దేవతమూర్తులకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక పూజల అనంతరం గ్రామ పెద్దలు పూలమాల, శాలువాతో పుట్టా సుధాకర్ యాదవ్ ను సన్మానించారు.. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, నిగినేని పుల్లయ్య



నాయుడు, సారే పిచ్చినాయుడు, సారే రామానాయుడు, ఎంపీటీసీ చంద్ర భాస్కర్ రెడ్డి, రెడ్యం వెంకటరామిరెడ్డి, సందుల నాగ శివ రెడ్డి , గంగవరం కిషోర్ కుమార్ రెడ్డి, గుర్రంపాటి హరినాథ్ రెడ్డి, బండి చిన్నా, బండివెంకటేశ్, జానకి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## అరాచక పాలన అంతం అవబోతోంది : దాసరిపల్లి జయచంద్ర రెడ్డి

ములకలచెరువు, మేజర్‌న్యూస్ : ములకలచెరువు మండల కేంద్రంలో శనివారం తంబళ్లపల్లి నియోజకవర్గం టిడిపి, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల కోడ్ వచ్చిన సందర్భంగా భారీగా బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా జయచంద్ర రెడ్డి మాట్లాడుతూ గడిచిన నాలుగు సంవత్సరాలుగా ప్రజలు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారని ఈ ప్రభుత్వానికి ఇదే చివరి రోజు అని అరాచక పాలన అంతం అవబోతోంది అని, వచ్చే ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిచి తంబళ్లపల్లి నియోజకవర్గాన్ని మా నాయకుడు చంద్రబాబు నాయుడుకు బహుమతిగా ఇస్తామని అన్నారు. ఈ సంబరాల్లో మండల అధ్యక్షులు పాలగిరి సిద్దా, బీసీ సెల్ అధ్యక్షుడు చెన్న కృష్ణ, నాయి బ్రాహ్మణ జిల్లా అధ్యక్షుడు కేశవులు,



గ్రామ కమిటీ అధ్యక్షుడు శివన్న,రంగాల శీన, ప్రతాప్,గాండ్ల రెడ్డెప్ప, నాగేంద్ర, ప్రతాప్ నాయుడు, జహీర్, సోము, రామంజులు, ఉమా, రమణ రెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ చాన్, రామయ్య, బసప్పా, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఇమామ్ భాష తదితరులు పాల్గొన్నారు.

## ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి



పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ : పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్ , ఇతర అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు శ్రీ పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పుష్ప నివాళులు అర్పించారు, అనంతరం విద్యార్థులు శ్రీ పొట్టి శ్రీరాములు జీవిత చరిత్ర గురించి క్లుప్తంగా కార్యక్రమంలో మాట్లాడారు. అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్.ఎస్.బేగ్ మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరా ములు జ్ఞాపకార్థం కేంద్ర ప్రభుత్వం తపాలాబిళ్ళ ఆవిష్కరించిందని, రాష్ట్ర ప్రభుత్వం నెల్లూరు జిల్లాకు శ్రీ పొట్టి శ్రీరాములు పేరు పెట్టారని గుర్తుచేశారు, ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన పోరాటాన్ని సవివరంగా వివరించారు. చివరిగా స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరాములు గారు లాంటి నాయకులు చేసిన పోరాటాలు మన అందరికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సేవ సంస్థ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాస రచన పోటీలలో గెలుపొందిన కళాశాల విద్యార్థులకి అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. ఎస్.బేగ్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ రాజేష్, అధ్యాపకులు డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్ నివేదిత, డాక్టర్ సాయి శ్రీనివాస్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ రాజశేఖర్, ఎన్. వి. సుబ్బారెడ్డి, కె. సుబ్బారెడ్డి మరియు కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సేవా కార్యక్రమాల్లో రాయల్ యూత్ సొసైటీ ముందుంటుంది

**- సొసైటీ ఆద్వర్యంలో ఉచిత వైద్య,రక్తదాన శిబిరం**

**- అధ్యక్షులు రేగడి ప్రసాద్ కుమార్ వెల్లడి**



మదనపల్లె, మేజర్‌న్యూస్ : రక్తదానం ప్రాణ దానంతో సమానమని రాయల్ యూత్ సొసైటీ అధ్యక్షులు రేగడి ప్రసాద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం రాయల్ యూత్ సొసైటీ ఆద్వర్యంలో ఎంఎస్ఆర్ థియేటర్ పక్కన వున్న రాయల్ సొసైటీ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరం,నేత్ర పరీక్షలు,రక్తదాన శిబిరం నిర్వహించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది ద్వారా రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా రేగడి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి రాయల్ యూత్ సొసైటీ ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ప్రతి ఏటా ఉచిత వైద్య శిబిరం,నేత్ర పరీక్షలు,రక్తదాన శిబిరాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. వేసవిలో రక్తం కొరత ఏర్పడకుండా ముందుగా రక్తాన్ని సేకరించాలని రాయల్ యూత్ సొసైటీ సభ్యులు నిర్ణయించడంతో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. పెద్ద సంఖ్యలో యువత పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేయడం సంతోషంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయల్ యూత్ మహిళ వెల్ఫేర్ సొసైటీ గౌరవ అధ్యక్షురాలు ఆర్.కాంతమ్మ,సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్.మునిగోపాల కృష్ణ,జ్యూడిషియల్ రిటైర్డ్ సభ్యురాలు ధనలక్ష్మి,గవర్నమెంట్ బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అమరావతి,అధ్యక్షులు రేగడి ప్రసాద్ కుమార్,జనరల్ సెక్రెటరీ సౌజన్య లక్ష్మి,పసుపులేటి వర ప్రసాద్,ట్రెజరర్ సుంకర రామచంద్ర,వైస్ ప్రెసిడెంట్లు గుడెల లీల,లీలా రాణి,ఉమరాణి,జాయింట్ సెక్రటరీలు స్వరూపా,నళిని,సాయి మూర్తి,రాయల్ యూత్ సొసైటీ స్కిల్ డెవలప్మెంట్ డైరెక్టర్ గుల్నాజ్,సభా సుల్తానా,రేష్మ,చంద్రశేఖర్,మల్లికార్జున,జి.శ్రీధర్ బాబు,ఎం.దివ్య,ప్రసాద్ రాయల్,బీ.లక్ష్మి నారాయణ,ఎం.ఆనంద తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**వైయస్ మనోహర్ రెడ్డి**



పులివెందులఅర్బన్, మేజర్‌న్యూస్: భావి భారత పౌరులను తీర్చిదిద్దే క్రమంలో ప్రభుత్వం అందిస్తున్న పథకాలను విద్యార్థులు సద్వినియోగపరచుకొని ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలని మున్సిపల్ ఇన్‌చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు శనివారం స్థానిక 15వ వార్డు ఎర్రగుడి పల్లెలో నూతనంగా నిర్మించినటువంటి బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను వారి చేతుల మీదుగా ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో విద్య వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యతనిస్తూ నాడు నేడు పథకం కింద పాఠశాలల నిర్మాణం అమ్మబడి పథకం ద్వారా పేద ప్రజల విద్య అభివృద్ధికి విద్యార్థి దీవెన విద్య వసతి దీవెన ఫీజు రీయంబర్స్మెంట్ తదితర కార్యక్రమాలను కేవలం విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా ప్రణాళిక రూపొందించి కఠిన తరమైన వాటి అమలుకు చిత్తశుద్ధితో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ లక్ష్యాలను అందుకునే విధంగా ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి కౌన్సిలర్ కోడి రమణ, పురుషోత్తం డేనియల్, హాస్పిటల్ సూరి, కౌన్సిలర్ రాజశేఖర్, కోఆప్షన్ చంద్రమౌళి, జె సి ఎస్ కన్వీనర్లు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి ,సీకే వెంకటనాథరెడ్డి ,ఓ రసూల్, లెడ్ క్యాప్ డైరెక్టర్ రాజేశ్వరి కృష్ణ మూర్తి,పాఠశాల అధ్యాపకులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## నవజీవన్ నిరాశ్రయులకు ఉచితంగా వైద్యం

**పది రూపాయలు డాక్టర్ న్యూరి ప్యారి**




కడప మేజర్‌న్యూస్ : అభాగ్యులకు అనాధలకు సేవలందించడం మంచి కార్యం అని కడప కార్పొరేషన్ 21వ డివిజన్ కార్పొరేటర్ మోతుకూరి సుబ్బ రాయుడు అన్నారు, కడప నగరంలోని ఎర్రముక్కయపల్లి నవజీవన్ నిరాశ్రయుల వసతి గృహంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి అభాగ్యులకు వైద్యం అందించిన పేదల మనిషి 10 రూపాయల డాక్టర్ నూరి ప్యారీ, మెప్మా మిషన్ సిటీ మేనేజర్ హరి ప్రసాద్ రెడ్డిలు, నిరాశ్రయులకు నిర్మూలన సమస్త ఆధ్వర్యంలో వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేశారు, నిరాశ్రయులకు వైద్య పరీక్షలు నిర్వహించి బిపి షుగర్ ఇతర పరీక్షలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు, సేవ చేయడం దేవుడిచ్చిన వరం అని తెలిపారు, అభాగ్యులకు నిరాశ్రయులకు సేవలు చేయడం మాకు చాలా సంతోషకరంగా ఉందని అన్నారు, ఈ కార్యక్రమంలో నిరాశ్రయ గృహ డైరెక్టర్ నాగిపోగు రాజశేఖర్, అధ్యక్షులు ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో అందరి దాహార్తిని తీరుస్తున్న మేఐహెల్‌యు ఫౌండేషన్

జమ్మలమడుగు, మేజర్‌న్యూస్ : వేసవిలా అందరి దాహాన్ని తీరుస్తున్న - మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జమ్మలమడుగు నందు క్యాంబెల్ హాస్పిటల్ ఎదురుగా మేఐహెల్ప్‌యు ఫౌండేషన్, మానవత స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో మంచినీటి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ ఫౌండర్ మోరేలక్ష్మణ్‌రావు మాట్లాడుతూ జమ్మలమడుగు పట్టణంలోని ప్రజల దాహాన్ని తీర్చడం తమవంతు బాధ్యత అని పేర్కొన్నారు రాబోయే వేసవికాలంలో ఎండ తీవ్రతను బట్టి చలివేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు ఈ సంవత్సరం ఎండ తీవ్రతను బట్టి నీటి వసతి ప్రజలకు కల్పించేందుకు మేఐహెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛమైన నీటిని ప్రజలకు అందిస్తున్నామన్నారు. అదే విదంగా మానవతా స్వచ్ఛంద సంస్థ ప్రజలకు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రంలో వెంకటేష్(కేరళ) ఫౌండేషన్ ట్రెజరర్ భార్గవ్ సాయి,సెక్రటరీ తిరుపాల్,సభ్యులు రాజశేఖర్ ఇతరులు పాల్గొన్నారు. ఫౌండేషన్‌కి దాతలేవరైనా ఉంటే ఈ క్రింది నంబర్లకి సంప్రదించాలని కోరారు. 8297253484, 9550132961, 9182244150

## నేషనల్ ఒలంపియాడ్ లో శ్రీ చైతన్య విద్యార్థుల విజయ పరంపర



పులివెందుల, మేజర్‌న్యూస్ : ప్రఖ్యాత నేషనల్ సెర్చ్ ఒలంపియాడ్ పరీక్షల్లో శ్రీ చైతన్య విద్యార్థులు మరొకసారి విజయకేతనం ఎగురవేశారని కడప జోన్ ఏజీఎం రమణయ్య తెలిపారు. ప్రతి విద్యా సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా నేషనల్ టాలెంటెడ్ సెర్చ్ ఒలంపియాడ్ ఎగ్జామినేషన్ లో తమ పులివెందుల బ్రాంచ్ విద్యార్థులు 1,2,3,4,5 స్థానాలతో 7 మంది విద్యార్థులు నిలవగా, 4 గురు ప్రత్యేక బహుమతులతో,92 మంది కన్సోలేషన్, గోల్డ్ మెడల్ మెరిట్ సర్టిఫికెట్స్ పొందారని ఈ ఫలితాలకోసం కృషి చేసిన విద్యార్థులను వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులను ఏజియం. రమణయ్య ప్రత్యేకంగా అభినందించారు. వీటితోపాటు గోల్డ్ మెడల్స్ 43 మంది సాధించగా,132 మంది మెరిట్ సర్టిఫికెట్స్ సాధించారని మొత్తం 269 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచారని "ప్రిన్సిపల్ "వందన తెలిపారు. ఈ కార్యక్రమంలో అకడమిక్ కో ఆర్డినేటర్ మురళీధర్,అకడమిక్ డీన్ శివకుమార్, ఇంచార్జెస్ పాల్గొని ఫలితానికి కారణమైన విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.

## శ్రీవారి ఆలయ ప్రతిష్ఠకు ఏర్పాట్లు పూర్తి

**ఈఓ కొండారెడ్డి**



గాలివీడు, మేజర్‌న్యూస్ : బ్రాహ్మణవీధి శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవాదాయ శాఖ ఈఓ కొండారెడ్డి పేర్కొన్నారు. శనివారం గాలివీడులో పర్యటించిన ఆయన పెద్దూరు బ్రాహ్మణవీధి శ్రీవారి ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లను కమిటీ సభ్యులతో కలసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 18, 19,20 వ తేదీలలో జరగబోవు శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠకు విచ్చేయు భక్తులకు సౌకర్యాలు,పార్కింగ్, అన్నప్రసాధాల వితరణ ఏర్పాట్లపై సమీక్షించారు. 20 వతేదీ బుధవారం మధ్యాహ్నం 2 గంటల నుండి పట్టణంలో జరగబోవు ఉత్సవ మూర్తుల గ్రామోత్సవం అంత్యంత వైభవంగా నిర్వహించేందుకు సన్నాహాలు పూర్తి చేశామన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు హరికృష్ణ,వీరారెడ్డి,మణి కుమార్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి వర్కర్స్ బిల్లును వెంటనే చెల్లించాలి : సిఐటియు

జమ్మలమడుగు మేజర్ న్యూస్ : అంగన్వాడి వర్కర్స్ కు పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలి అలాగే వర్కర్స్ ను బెదిరించడం మానుకోవాలి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి %దీ%. మనోహర్ డిమాండ్ శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి అంగన్వాడి వర్కర్స్ కు పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వాలని స్థానిక ఎన్జీవో కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి %దీ% మనోహర్ జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ భవనాల్లో ఉన్నటువంటి అంగన్వాడి సెంటర్లలకు మెయింటెనెన్స్ కు 3000 రూపాయలు అకౌంట్లో వేశారు. అయితే పిడి గారు తిరిగి సూపర్వైజర్లు , సిడిపిఓ ల ద్వారా కట్టమని ఉకుం జారీ చేయడం బెదిరించడం సమంజసం కాదని తెలిపారు. అలా కట్టని వారిపై మెమో లు ఇచ్చి బెదిరింపు చర్యలకు పాల్పడడం దారుణమని తెలిపారు. . అంగన్వాడి సెంటర్లో ఏదైనా మేజర్ రిపేర్లు ఖర్చులు గాని పిల్లల మెయింటెనెన్స్ కోసం గాని వాటిని ఉపయోగించడం జరుగుతుందన్నారు. అలా ఇచ్చిన ఖర్చును తిరిగి వెనక్కి ఇవ్వాలని సరైందికాదని తెలిపారు. ఇవ్వని వారి పైన పరివేక్షణ చేసి మెమొలిస్తామని బెదిరింపులు గురి చేయడం అధికారులకు ఏమాత్రం సమంజసం కాదన్నారు. దని తెలిపారు. కాబట్టి ఐసిడిఎస్ జిల్లా అధికారులు కక్షపూరిత చర్యలు మానుకొని ,పెండింగ్లో ఉన్నటువంటి జీతాలను త్వరగా అందజేయాలని డిమాండ్ చేశారు.

## పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు



పులివెందుల మేజర్‌న్యూస్ : పులివెందుల పట్టణంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఇంచార్జ్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ భాష ప్రయుక్త రాష్ట్రాల పితామహుడు, ఆంధ్ర రాష్ట్ర అవతరణ కొరకు ఆమరణ నిరాహార దీక్ష తీసి అసువులు బాసిన మహనీయులు శ్రీ పొట్టి రాములు అని వారి సేవలను కొనియాడుతూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, కౌన్సిలర్లు కోడి రమణ, విజయ్ కుమార్ నాయుడు, జెసిఎస్ కన్వీనర్ పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి దేవస్థానాలు చైర్మన్ సుదీకర్ రెడ్డి, సంపత్ మరియు ఇతర వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు ఐడి కార్డ్స్ పంపిణీ చేసిన ఎస్ఐ వెంకటేశ్వర్లు



రాజంపేట మేజర్‌న్యూస్ : రాజంపేట పట్టణంలో ఆటోలు నడుపుతున్న ఆటో డ్రైవర్లకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం ఎస్ఐ వెంకటేశ్వర్లు చేతులు మీదుగా గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాజంపేట పట్టణంలో ఆటో డ్రైవర్లకు గుర్తింపు కార్డులను పంపిణీ చేసినందుకు ఏఐటీయూసీ నాయకులను అభినందించారు. ఆటో డ్రైవర్లు రాజంపేట పట్టణంలో అనుమానితులు కనపడితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రతి అటో డ్రైవర్ రికార్డు కరెక్ట్‌గా పెట్టుకోవాలని సూచించారు.మద్యం సేవించి ఆటోలు నడపరాదని ఆటో ఎక్కిన ప్రజలు పట్ల దురుసుగా ప్రవర్తించకూడదన్నారు.అనంతరం ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంఎస్‌రాయుడు మాట్లాడుతూ ఆటో డ్రైవర్స్ సమస్యలు పరిష్కారం కోసం ఐక్యమత్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. పట్టణంలో ఆటోలు నిలుపుకోవడానికి మున్సిపల్ అధికారులు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని, అర్హులైన ఆటో డ్రైవర్లకు ఇంటి స్థలాలు మంజూరు చేసి ఆటో డ్రైవర్స్ కుటుంబాలను ఆదుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాజంపేట పట్టణ కార్యదర్శి సికిందర్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు దస్తగిరి, మస్తాన్, సురేష్, ప్రసాద్ కోటేశ్వరరావు, శివరాం తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమ్మె కాలపు హామీలను అమలు చేయాలి

**ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలితమ్మ**



మదనపల్లె, మేజర్‌న్యూస్: అంగన్వాడీల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని,అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని,తెలంగాణ కన్నా అదనంగా వెయ్యి రూపాయలు వేతనం పెంచుతామని చెప్పిన హామీ అమలు కోరుతూ 42 రోజులపాటు అంగన్వాడీలు చేపట్టిన సమ్మె కాలపు హామీలు అమలు చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ అనుబంధం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.లలితమ్మ డిమాండ్ చేశారు.అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ అనుబంధం అన్నమయ్య జిల్లా జనరల్ బాడీ సమావేశం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో సరోజనమ్మ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ సమ్మె కాలంలో సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ మేరకు జీవోలు ఇవ్వడం కాదు,హామీలు అమలు కోసం ఎన్నికల తరువాత మలిదశ ఉద్యమం ప్రారంభిస్తామని తెలిపారు.సమ్మె కాలపు జీతాలు,ఫిబ్రవరి జీతం,మార్చి వరకు సంపూర్ణ పోషణ బిల్లులు సెంటర్ల అద్దెలు,ఈవెంట్ బిల్లులు కరెంట్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్ నాగేశ్వరి ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ్ నాయక్,ఏఐటీయూసీ రాయచోటి పట్టణ కార్యదర్శి పుల్లయ్య,సుజాత,జయలక్ష్మి,సుజాత,అనురాధ,తులసి,దుర్గా,విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల సమయంలో మీ పిల్లలు టెన్షన్కు గురవుతున్నారా?

వీరబల్లి మేజర్‌న్యూస్ : గురవుతున్నట్లు ఇది ఈ పరిశోధనలు చెబుతున్నాయి.ఈ సమస్యను ఎలా నివారించవచ్చు?సీనియర్ సైకియాట్రిస్ట్ డాక్టర్ జ్యోతి కపూర్ ప్రకారం.. విద్యార్థి పరీక్షకు సంబంధించి ఆందోళనతో ఉన్నప్పుడు అతను తన అభిప్రాయాన్ని ఎవరితోనూ ఈజీగా షేర్ చేసుకోలేడు. పరీక్షల సమయంలో పగలు, రాత్రుళ్లు చదువుల్లోనే నిమగ్నమై ఉంటారు. తద్వారా మానసికంగా, శారీరకంగా చాలా అలసిపోతుంటారు. అయితే, శరీరంతో పాటు మనసుకు కూడా విశ్రాంతి అవసరం. ఈ విషయాన్ని ఎవరూ విస్మరించొద్దు. మంచి మార్కులు సాధించాలనే ఒత్తిడి పిల్లలపై ఒత్తిడి కొనసాగితే, వారు డిప్రెషన్కు లోనవుతారు. ఇలాంటి పరిస్థితుల్లో పరీక్ష సమయంలో వాతావరణాన్ని తేలికగా ఉంచుకోవడానికి చదువుపై దృష్టి సారించడంతోపాటు ఇతర కార్యక్రమాలకు సమయాన్ని వెచ్చించాల్సి ఉంటుందని సలహా ఇస్తున్నారు నిపుణులు.

**సమస్యను ఎలా ఎదుర్కోవాలి..**

మంచి టైం టేబుల్ని తయారు చేసుకుని దానికి అనుగుణంగా చదువుకోవాలి, చదువుతున్నప్పుడు చిన్నవిరామంతీసుకోవాలి.మంచి ఆహారాన్ని తినాలి. శరీరంలో నీటి కొరత ఉండనివ్వొద్దు.రోజూ కనీసం 8 గంటలు నిద్రపోవాలి. శారీరక శ్రమ కోసం సమయం కేటాయించాలి. వ్యాయామ చేయక పోవడం వల్ల కూడా సమస్య పెరుగుతుంది. తల్లిదండ్రులతో క్రమం తప్పకుండా మాట్లాడాలి.ఏదైనా సమస్య ఉంటే, దాన్ని కుటుంబ సభ్యులు, స్నేహితులతో పంచుకోవాలి.మరికొద్ది రోజుల్లో పిల్లలకు బోర్డ్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ సమయంలో.. పిల్లలు మంచి మార్కులు పొందేందుకు చాలా కష్టపడి చదువుతుంటారు. అయితే, కొంతమంది పిల్లలు చదువుకునే సమయంలో ఆందోళన వంటి మానసిక సమస్యలను ఎదుర్కొంటుంటారు. కుటుంబ సభ్యులు, తల్లిదండ్రుల అంచనాలే ఈ ఆందోళనకు కారణం అవుతుంది. బాగా స్కోర్ చేయాలనే ఒత్తిడి పిల్లల మనసుల్లో ఉంటుంది.

## మిట్స్ కళాశాలలో ఆకట్టుకున్న ఇన్నో టెక్ స్పార్క్ ప్రోగ్రాం



మదనపల్లె, మేజర్‌న్యూస్ : మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల) నందు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం వారు శనివారం ఇన్నో టెక్ స్పార్క్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ కలశాల విద్యార్థులలోని నూతన ఆలోచనలను ఈ కార్యకమంలో ఇతరులతో పంచుకోవడానికి ఒక మంచి అవకాశమన్నారు.నేటి ఆధునిక మనిషి జీవన శైలిలో టెక్నాలజీ ఓ భాగంగా మారిపోయిందని,స్మార్ట్‌ఫోన్,ట్యాబ్లెట్ ఇలా ఇటీవల అందుబాటులోకి వచ్చిన అనేకమైన స్మార్ట్ సాంకేతిక ఉత్పత్తులు ఆధునిక జనరేషన్‌కు అద్దం పడుతున్నాయని,ఈ నూతన ఆలోచనలను ఇలాంటి కార్యక్రమంలో పంచుకోవాలని ఆయన అన్నారు.ఇలాంటి ఆలోచనలతోనే మనం విద్యార్థి స్థాయి నుంచి పరిశ్రమలు స్థాపించే స్థాయికి ఎదగడానికి ఒకమంచి అవకాశమన్నారు.నూతన ఆలోచనలతో ఉన్న విద్యార్థులకు మన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ప్రాడెక్టు డెవలప్మెంటుకు ఫండింగ్ ను కూడా ఇస్తున్నాయన్నారు.వీటిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలనన్నారు.ఈ కార్యక్రమంలో మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ భాస్కరన్,ఐఐసి కో-ఆర్డినేటర్ అరుళ్ కుమార్,ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ అజిత్ జి.జోషి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్రాస్‌మింటన్ ఛాంపియన్‌షిప్ ప్లేయర్స్ సెలక్షన్ ట్రయల్స్‌కు ఆహ్వానం

**అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మణిగే భాస్కర్ నాయుడు**

మదనపల్లె,మేజర్ న్యూస్ : 2024 మార్చి 29 నుండి 30 వరకు జరుగబోవు జాతీయ క్రాస్‌మింటన్ ఛాంపియన్‌షిప్ నోయిడా ఉత్తరప్రదేశ్ కోసం ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రాస్మింటన్ గేమ్స్ ప్లేయర్స్ సెలక్షన్ ట్రయల్స్‌కు ఆహ్వానిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ క్రాస్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మణిగే భాస్కర్ నాయుడు తెలిపారు.ఈ సందర్భంగా శనివారం అయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ క్రాస్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదిన అన్ని వయసుల వారికి ఎంపిక ట్రయల్స్ జరగనున్నదని ప్రకటించారు.24వ తేది ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల రామ్ నగర్ పార్క్ టెన్నిస్ కోర్ట్ నందు ఈ ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు.ఇందులో పాల్గొనడానికి ఆసక్తి కలిగిన వారు కార్యదర్శి మణిగే భాస్కర్ నాయుడు నెంబర్ 9810117884ను సంప్రదించాలని కోరారు.

## ముఖ్యమంత్రి జగన్ పాలనలో పారదర్శకంగా సంక్షేమ పథకాల అమలు

**- అర్హులందరికీ నవరత్నాలు,సంక్షేమ పథకాలు వర్తింపు**

**- వైఎస్ఆర్సిపి మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహమ్మద్**



మదనపల్లె,మేజర్ న్యూస్ : జగనన్న ప్రభుత్వం మరోసారి అధికారంలోకి వస్తేనే అందరికీ అభివృద్ధి ఫలాలు అందుతాయని వైఎస్ఆర్సిపి మదనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహమ్మద్ పేర్కొన్నారు.శనివారం మదనపల్లి మునిసిపాలిటీ 18,19 మరియు 20వ వార్డులకు సంబంధించిన నూతన ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ మరియు ఇంటి స్థలాల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమం దేవళం వీధి నందు ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు వైస్ చైర్మన్ నూర్ అజాం,కౌన్సిలర్ బీఏ ఖాజాల ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి మదనపల్లి నియోజకవర్గ అభ్యర్థి నిసార్ అహ్మద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు అందించడమే కాకుండా,కులమత రాజకీయాల కతీతంగా నవరత్నాలు,సంక్షేమ పథకాలు అందించే ప్రభుత్వం వైఎస్ఆర్సిపిఅని స్పష్టం చేశారు.పేదల ఆరోగ్య సంరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ రూ.25 లక్షలకు ఆరోగ్యశ్రీని విస్తరింపజేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమే దక్కిందని ప్రకటించారు.అంతేకాకుండా ఆసుపత్రులను అత్యాధునికంగా తీర్చిదిద్దిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదేన్నారు.మరోవైపు ఇప్పటి వరకు బాడుగ ఇండ్లలో వున్న నిరుపేదలకు సొంత ఇంటి స్థలాలతోపాటు,నివాస గృహాలు మంజూరు చేసి రిజిస్ట్రేషన్ పత్రాలు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని చెప్పారు.అర్హులైన లబ్ధిదారులంతా సొంత ఇంటి కలలను సాకారం చేసుకొని జగనన్నను ఆశీర్వదించి,మరో సారి ప్రభుత్వ ఏర్పాటుకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సహకరించాలని కోరారు.రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధికి ఉపాధి కల్పనకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్ఆర్సిపి దేనిని వివరించారు.ప్రతి పక్షాలు ప్రజలను మభ్యపెట్టడానికి మాత్రమే జగనన్న ప్రభుత్వంపై విమర్శలు ఇప్పిస్తున్నాయని తిప్పికొట్టారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మునుజా రెడ్డి,చైర్మన్లు నూర్ అజాం,జింకా చలపతి,వైఎస్సార్సీపీ పార్టీ నాయకులు,కౌన్సిలర్లు బి.ఏ.ఖాజా హుస్సేన్,పాల్ చంద్ర శేఖర్,ఈశ్వర్ నాయక్,రేణుక,ఆంజనేయులు,కో-ఆప్షన్ మెంబర్ శారదా రెడ్డి,జేసీయస్ కన్వీనర్లు,వైయస్సార్ పార్టీ నాయకులు,అనుబంధ సంఘాలు కన్వీనర్లు,గృహ సారధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మ్రోగిన ఎన్నికల సైరన్ కోడ్ అమలు



కలసపాడు మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో రానున్న ఎన్నికల దృష్ట్యా సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఈ రోజు నుండి ఎన్నికల కోడ్ అమలు లోకి వచ్చిన సంధ్భంగా కలసపాడు సర్కిల్ నందు ఉన్న వైఎస్ విగ్రహానికి ముసుగు వేశారు అదేవిధంగా అన్ని గ్రామాలలో ఉన్న విగ్రహాలకు ఫ్లెక్సీలను జెండాలను తొలగించడానికి రెవెన్యూ అధికారులు చర్యలు తీసు కుంటు న్నారు మండల పరిధిలోని అన్ని పార్టీల నాయకులు ఈ నిబంధ నలకు లోబడాలని ప్రభుత్వ అది కారులు తెలియ జేశారు.అన్ని రాజకీయ పార్టీల నేతల విగ్రహాలకు రెవిన్యూ సిబ్బంది మండలం లోని విగ్రహాలకు ముసుగు వేశారు. ఫ్లెక్సీలను ,పార్టీ జెండాల తొలగింపు చేయడం జరిగిందని సంబంధిత అధికారులు తెలిపారు. వ్యతిరేకంగా ఎవరైనా ఫ్లెక్సీలు గోడలకు ప్రభుత్వ కార్యాలయాలకు బహిరంగ ప్రదేశాల్లో అనుమతి లేకుండా ఏర్పాటు చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారని సంబంధించిన అధికారులు తెలిపారు.

# మరోమారు వైసిపి జెండాను ఎగర వేద్దాం...

## సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సాగిన ప్రచారం



రాజుపాళెంమేజర్‌న్యూస్: రాబోయే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించి జగనన్నను మరో మారు ముఖ్యమంత్రి స్థానంలో కూర్చోబెటాలని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే సోదరుడు రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం సాయంత్రం రెండవ రోజు కొర్రపాడు గ్రామంలో మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ దొంతి రెడ్డి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు .వైసిపి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. గడచిన కాలంలో జగనన్న ద్వారా ప్రజలకు అందించిన పాలన సంక్షేమ పథకాలు ఇంటివద్దే పెద్ద ఎత్తున పించర్ల పంపిణీ గుర్తుంచుకోవాలన్నారు ఈ ప్రచార కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ గుద్దేటి రాజారాం రెడ్డి సచివాలయ కన్వీనర్ వెలవలి శేఖర్ రెడ్డి యువ నాయకుడు ముడియం గౌతంరెడ్డి గోపాయ పల్లె సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి మండల వైసీపీ నాయకులు ప్రతాపరెడ్డి రంగారెడ్డి మధుసూదన్ రెడ్డి బలరామిరెడ్డి వెంకటరెడ్డి జగదీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అరాచక పాలనకు ఇదే చివరి రోజు

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొండ్రెడ్డి



తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో, తంబళ్లపల్లె లో వైకాపా అరాచక పాలనకు ఇదే చివరి రోజని రాబోయే ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం తప్పదని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మద్దిరెడ్డి కొండ్రెడ్డి తెలిపారు. శనివారం సార్వత్రిక ఎన్నికలకు ఎన్నికల నగారా మోగించడంతో స్థానిక టిడిపి నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు క్రాస్ రోడ్ లో బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కొండ్రెడ్డి మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జయచంద్ర రెడ్డికి గతంలో ఎన్నడూ లేనివిధంగా ఘననీయమైన మెజారిటీ సాధించి పార్టీకి పూర్వవైభవం రావడం ఖాయమని ఈ అరాచక, దౌర్జన్య, పాలన కు ప్రజలు చమర గీతం పాడటం ఖాయమన్నారు. తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నేటి నుండే ప్రచార పర్వానికి శ్రీకారం చుడతామని ప్రతి కార్యకర్త టిడిపి మేనిఫెస్టో లోని సూపర్ సిక్స్ పథకాలతో పాటు బిసి డిక్లరేషన్ ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి, లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి, నినాదాలతో హోరెత్తించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, తెలుగు యువత నియోజకవర్గ టిడిపి ఉపాధ్యక్షుడు నరసింహులు, సోమశేఖర్, మ్యూజికల్ శివ, రామచంద్రారెడ్డి, కోసువారిపల్లి రవి, నారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

## పల్లె ప్రాంతాలలో హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రాం పై అవగాహన

## భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్




మైదుకూరు మేజర్ న్యూస్ : మైదుకూరు లోని వనిపెంటరోడ్ లో ఉన్నటువంటి శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్వీ సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ ఆధ్వర్యంలో గొల్లపల్లె, వెంకటాపురం ప్రాంతాలలో ఆరోగ్యమే మహాభాగ్యం అంటూ ఆరోగ్య సూచనలు తెలియజేస్తూ హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రాం పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ

ప్రతి ఒక్కరూ ప్రకృతి పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటూ మనం ఆరోగ్యంగా ఉంటూ మన ఇంట్లో ఉన్న చిన్న పిల్లలను కూడా ఆరోగ్యవంతంగా ఉండేలా తీర్చిదిద్దాలని తినే ఆహారం నుండి తాగే నీటి వరకు శుభ్రత పాటించాలని పిల్లలు చైనీస్ ఫుడ్ తినకుండా ఇంట్లోనే ఆరోగ్యకరమైన విటమిన్స్ కలిగిన ఆహారాన్ని కుటుంబంలోని తయారు చేసుకోవాలని అన్నం తినేటప్పుడు చేతులు శుభ్రంగా కడుగుకోవాలని తెచ్చుకున్న ఆకుకూరలు కూరగాయలు శుభ్రంగా కడిగి వంటలో వేసుకోవాలని లేకుంటే వాటిపై ఉండే విష పదార్థాలు తిన్న ఆహారంలో పాయిజన్ ఫుడ్ గా మారి రోగాల బారిన పడే ప్రమాదం ఉందని చిన్నపిల్లలకు విటమిన్స్ కలిగిన ఫుడ్ ను అందించాలని ఇంట్లో పరిశుభ్రంగా లేకపోతే అనేక రోగాలకు కారకులవుతామని ఆహారంపై తినుబండారాలపై ఈగలు వాళకుండా చూసుకోవాలని లేకుంటే ఈగల వల్ల అనేక రోగాలు వస్తాయని ఇంటి వద్ద ఉన్న మురికి నీటి కుంటలను నిలువ లేకుండా చూసుకోవాలని వాటిలో దోమలు అధిక సంఖ్యలో పెరిగి రోగాలు పెరిగే ప్రమాదం ఉందని, ఎక్కువ రోజులు నీరు నిలువ ఉన్న వాటిని మళ్లీ శుభ్రం చేసుకోవాలని ఏదైనా అనారోగ్యానికి గురైనప్పుడు అది పెరగకముందే ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవాలని వేసవి కాలం ఎక్కువ ఎండలు ఉండటం ద్వారా చల్లని పదార్థాలు తీసుకోవాలని నిమ్మరసం, పుచ్చకాయ, వంటి పండ్లు, మజ్జిగ ఎక్కువ నీరు శాతం వంటివి తీసుకోవడం ద్వారా ఎండబెట్ట నుండి రక్షణ పొందవచ్చునని కంటిలో దుమ్ము ధూళి పడిందని ఇంట్లో ఉన్న వాడేసిన పాత ఐ డ్రాప్స్ ను కంటిలో వేసుకోకండి అది కంటి చూపు పై తీవ్ర హానికర ప్రభావం చూపిస్తుందని వైద్యుల సూచనలు లేకుండా పరగడుపున పెయిన్ కిల్లర్ ట్యాబ్లెట్లు గాని యాంటీబయాటిక్స్ లు గాని వాడవద్దని దానివల్ల కాలేయం జీర్ణవ్యవస్థ దెబ్బతిని ప్రమాదం ఉందని నొప్పులు అధికంగా ఉన్నాయని టాబ్లెట్లను అధికంగా వాడితే అవి కిడ్నీలపై తీవ్ర దుష్ప్రభావం చూపుతాయని ఏ టాబ్లెట్ అయినా మంచి నీటితోనే మింగాలని కాఫీతో టీతో మరియు ఏ ఇతర పానీయాలతో మింగరాదని, రోజు వ్యాయామం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చునని రాత్రివేళ అన్నం తిన్న తర్వాత అప్పుడే నిద్ర పోవద్దని, వారానికి ఒక్కసారైనా వేపపూతను, తులసిఆకులు తినడం వల్ల ఆరోగ్యకరంగా ఉంటారని ప్రతి పనిలోనూ చేతులను శుభ్రం చేసుకోవాలని అవసరాన్ని బట్టి మాస్కులు ధరించాలని వ్యక్తుల మధ్య దూరాన్ని పాటిస్తూ మాట్లాడాలని దగ్గినప్పుడు తుమ్మినప్పుడు చేతులు ముఖం వద్ద పెట్టుకోవాలని ఈ విధంగా ఉన్నప్పుడు మనిషి ఆరోగ్యవంతంగా ఉండి ఎటువంటి రోగాలకు కారకుడు కాకుండా ఆరోగ్యవంతంగా ఉండవచ్చునని ఆరోగ్య సూత్రాల గురించి తెలపడం జరిగింది.

# జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.నాగరాజు.



మైదుకూరు మేజర్ న్యూస్: జగనన్న ఆరోగ్య సురక్ష పేదప్రజలకు ఓ వరం లాంటిదని ఈ కార్యక్రమంను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.నాగరాజు ప్రజలను కోరారు. శుక్రవారం మండలంలోని యన్. ఒబాయపల్లె సచివాలయం పరిధిలో నక్కలదిన్నె గ్రామం లో సచివాలయంలో జాస్ ప్రోగ్రామ్ జరుగుతున్న తీరును డాక్టర్ పి. కావ్య మాధురి, డాక్టర్ ఓబులేసుల ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రోగ్రామ్ ను పరిశీలించి ప్రోగ్రామ్ సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చి స్పెషలిస్ట్ డాక్టర్స్ మధు, సాహుల్ లతో రోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ నాగరాజు వెంట ఎపిడమాలజిస్ట్ ఖాజా మొహిద్దీన్ అసిస్టెంట్ మలేరియా అధికారి వెంకటరెడ్డి ఉన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ కావ్య మాధురి, ఓబులేసు, యంపి డి ఓ మహబూబ్ బీ, ఈఓపిఆర్ డి రాధకృష్ణ వేణి, ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య, సూపర్ వైజర్స్ సరస్వతి,బాబురెడ్డి, సచివాలయం సెక్రటరీ శ్రీనివాసులరెడ్డి,సచివాలయం సిబ్బంది, యంఎల్ హెచ్ పి లు, ఏయన్ యం లు, ఆశా కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# వైసీపీ అరాచక రాక్షస పాలనకు, ప్రజలు ముగింపు

## మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: ఎన్నికల షెడ్యూల్‌వెలువడిన నేపథ్యంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య నెహ్రూ రోడ్లోని టిడిపి కార్యాలయంనందు శని వారం సాయంత్రం పాత్రికేయుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల షెడ్యూల్ విడుదలతో వైసీపీ అరాచక రాక్షస పాలనకు పలకబోతున్నారని, ప్రజలు ముగింపుఅబద్ధాల హామీతో అందలమెక్కిన జగన్ ఈ ఎన్నికలలో ఫ్యాన్‌రెక్కలు ముక్కలు అవ్వడం ఖాయమని జోష్యంచెబుతూ, త్వరలో ప్రజలు ముఖ్యమంత్రిజగన్మోహన్ రెడ్డిని ఇంటికి సాగనంపటంఖాయమని అన్నారు. అనంతరం మాజీమున్సిపల్ చైర్మన్ ఆసం రఘు రామిరెడ్డి మాట్లాడుతూ, ప్రజా వేదిక పడగొట్టడంతోమొదలైన వైసీపీ అరాచక పాలన ఈ ఎన్నికలతోముగియనున్నదని, ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్లను నిర్వీర్యం చేసి ఆంధ్ర ప్రజల నోట్లోమట్టి కొట్టిన ప్రభుత్వంగా వైసిపి మిగిలిందనిఅన్నారు. ఒకవైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమం ప్రజలకు అందాలంటే ఈ ఎన్నికలలోటిడిపి - బిజెపి - జనసేన కూటమి అభ్య ర్థులకు ప్రజలు ఓటు వేసి అఖండ మెజారిటీతోగెలిపించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు మార్తల ప్రవీణ్ రెడ్డి, చీమల రాజశేఖర్ రెడ్డి, జనసేన నాయకులు జిలాన్, సుంకర మురళి, తదితరులు పాల్గొన్నారు.